95 NEWS
ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా
తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్

# 95 న్యూస్ పేపర్

ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్

సంపుటి 03 | సంచిక 32
మంగళవారం ఏప్రిల్ 14, 2026 | పేజీలు 8 వెల-5




## ఆ బిల్లు 21వ శతాబ్దంలో

### అతి ముఖ్యమైన నిర్ణయం: ప్రధాని మోదీ



పేజ 2లో

- చారిత్రాత్మక నిర్ణయం: మహిళా రిజర్వేషన్ బిల్లు 21వ శతాబ్దంలో భారత్ తీసుకుంటున్న అత్యంత ముఖ్యమైన నిర్ణయాల్లో ఒకటిగా ప్రధాని అభివర్ణించారు.
- అమలు గడువు: ఈ బిల్లును 2029 నాటికి అమలు చేయాలని, ఏప్రిల్ 16, 17, 18 తేదీల్లో దీనికి సంబంధించి కీలక అడుగులు పడనున్నాయని వెల్లడించారు.
- మహిళా సాధికారత: సామాజిక న్యాయం కేవలం నినాదానికే పరిమితం కాకూడదని, అది పనిసంస్కృతిలో భాగం కావాలని ఆయన ఆకాంక్షించారు.
- ఆస్తి హక్కులు: గతంలో ఆస్తులన్నీ పురుషుల పేరు మీద ఉండేవని, కానీ 'పీఎం ఆవాస్ యోజన' ద్వారా ఇళ్ల రిజిస్ట్రేషన్‌లో మహిళలకు ప్రాధాన్యం ఇచ్చామని గుర్తుచేశారు.

## అది రాజ్యాంగంపై దాడి

### కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ



మహిళా రిజర్వేషన్ల బిల్లు కంటే నియోజకవర్గాల పునర్విభజనే అత్యంత ముఖ్యమైన అంశమని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఆ పార్టీ పార్లమెంటరీ ఛైర్ పర్సన్ సోనియా గాంధీ అన్నారు. లోక్ సభలో సీట్లు పెంచేందుకు చేపట్టిన పునర్విభజన ప్రక్రియను రాజ్యాంగంపై చేస్తోన్న దాడిగా అభివర్ణించారు. అంతేగాక, ఎన్నికల సమయంలో 'నారీ శక్తి వందనం అధినియమ్' సవరణ బిల్లును తీసుకురావడంపైనా ఆమె అనుమానాలు వ్యక్తం చేశారు. "రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌పై కేంద్రం తీసుకొచ్చిన కొత్త ప్రతిపాదనలపై చర్చించేందుకు పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక సమావేశం ఏర్పాటు చేయాలి. పేజి 2లో ▶

## శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా రైలు

### హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన రామ్మోహన్



శ్రీకాకుళం జిల్లావాసుల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా మొదటి రెగ్యులర్ రైలు ప్రారంభమైంది. హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. రూ.35 కోట్లతో శ్రీకాకుళం రైల్వేస్టేషన్ అభివృద్ధి చేశామని రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరిందంటూ ఆయన ఆనందం వ్యక్తం చేశారు. 75 ఏళ్ల జిల్లా చరిత్రలో తొలిసారిగా శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా రెగ్యులర్ రైలు సర్వీస్ ప్రారంభమైందని తెలిపారు. త్వరలో మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు పూర్తవుతుందని తెలిపారు. ఇక హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు శ్రీకాకుళం రోడ్ నుంచి ప్రతి సోమవారం, తిరుపతి నుంచి ప్రతి ఆదివారం అందుబాటులో ఉంటుంది. 2లో..

## దోపిడీ సొమ్ము నుంచి వైకాపా పుట్టింది: ప్రత్తిపాటి



2లో..



## మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్

### ఇందులో బిజెపి రాజకీయ కుట్ర దాగి ఉంది

- పునర్విభజనను రాజకీయ పావుగా వాడుకుంటున్న మోడీ
- జనాభా లెక్కల అనంతరం మహిళా బిల్లు అని చెప్పారు
- ఆ మేరకే గతంలో బిల్లు పెట్టి..ఇప్పుడీ హడావిడి ఎందుకు?
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై అనుమానాలు ఉన్నాయి
- 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి
- జనాభా లెక్కల తరవాత నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించాలి
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రలో భాగంగానే ఉత్తరాది సీట్ల పెంపు
- 50శాతం సీట్ల పెంపు ఏ ప్రాతిపదకనో ఎందుకు చెప్పడం లేదు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

మహిళారిజర్వేషన్లు, పునర్విభజనను కలపడంతో రాజకీయ కుట్ర ఉందని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2026 జనాభా లెక్కల ప్రకారంమహిళారిజర్వేషన్లబిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు కట్టుబడి ఉంటామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. హిళలరాజకీయసాధికారితకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది..నియోజకవర్గాల పునర్వ్భజనను ప్రధాని మోదీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నాడని ఆరోపించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు.



2లో▸

## రాష్ట్రపతితో మంత్రి నారా లోకేశ్ భేటీ

దిల్లీ: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ఏపీ మంత్రి నారా లోకేశ్, కూటమి ఎంపీలు భేటీ అయ్యారు. అమరావతి బిల్లు చట్టరూపం దాల్చడంతో.. లోకేశ్ బృందం రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా అమరావతి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని రాష్ట్రపతికి లోకేశ్ వివరించారు.





## తితిదేకు రూ.1.01 కోట్ల విరాళం

తిరుమల: తితిదేకు ఓ సంస్థ భారీ విరాళాన్ని అందించింది. హైదరాబాద్‌కు చెందిన వర్మ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు సోమవారం రూ.1,01,01,116 విరాళంగా అందించారు. తితిదే శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు ఈ మొత్తాన్ని అందించారు.

## భద్రతపై ప్రత్యేక దృష్టి

### ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు ఉండరాదు

### ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్న బండి సంజయ్

నాసిక్‌లో జరిగిన 'లవ్ జిహాద్' ఆరోపణల కేసు నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు, వేధింపులు, రహస్య నెట్‌వర్క్‌ల ప్రభావం ఉండకూడదని తెలిపారు. హైదరాబాద్‌లో లక్షలాది మంది ఐటీ ఉద్యోగులు ఉన్నందున వారి పని వాతావరణం కేవలం కెరీర్ అభివృద్ధికి మాత్రమే పరిమితం కావాలని పేర్కొన్నారు.



2లో..

## కేసీఆర్‌కు సీతక్క లీగల్ నోటీసు



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసు జారీ చేశారు. అంగన్వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోలు అంశంపై బీఆర్ఎస్ సోషల్ మీడియాలో నిరాధర ఆరోపణలు చేశారని అందులో పేర్కొన్నారు. తన ప్రతిష్ఠను దెబ్బతీశారని చెప్పారు. ఈ వ్యవహారంతో తనకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ దుష్ప్రచారానికి కేసీఆర్‌దే బాధ్యత అని పేర్కొన్నారు. 48 గంటల్లో పోస్టులు తొలగించి ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## శవరాజకీయాలుల్లో జగన్ దిట్ట

### తండ్రి చనిపోతే సీఎంకోసం పైరవీలు

### మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు



2లో..

శవరాజకీయలు నెరపడంలో జగన్ దిట్ట అని, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ తన తండ్రి శవం పక్కన ఉండగానే ముఖ్యమంత్రి కుర్చీ కోసం సంతకాలు సేకరించిన ఘనుడని సెటైర్లు గుప్పించారు. ఆయన శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు.

# సంపాదకీయం

## తమిళనాడులో బాక్సింగ్, బెంగాల్‌లో ఫిక్సింగ్

2026 శాసనసభ ఎన్నికల పోరాటంలో మరో కీలకమైన ఘట్టం ఈ నెల 27న ముగియనుంది. 23న తమిళనాడులో పూర్తిగానూ, బెంగాల్‌లో తొలి దశ (మలి దశ 27న) పోలింగ్ జరగనుంది. మిగిలిన చోట్లతో పోలిస్తే ఈ రెండు రాష్ట్రాలు కూడా ప్రత్యేకమైన దృశ్యాన్నే ఆవిష్కరిస్తున్నాయి. దక్షిణ భారతంలో మొదటి నుంచి ప్రాధాన్యత వహిస్తున్న తమిళనాడులో డి.ఎం.కె దేశంలో 2004 నుంచి బిజెపిని నికరంగా ఎదుర్కొంటున్న ఒకే ఒక ప్రాంతీయ లౌకిక పార్టీగా వుంది. ఉభయ కమ్యూనిస్టు పార్టీలతో పాటు ఇతర లౌకిక శక్తులతో కాంగ్రెస్‌తో కలసి ఎన్నికలలో మరోసారి అధికారం నిలబెట్టుకోవడానికి పోరాడుతున్నది. ఇక సిపిఎం, వామపక్షాలు 34 ఏళ్ల పాటు అవిచ్ఛిన్నంగా పాలించి దేశంలోనే కొత్త రికార్డు నెలకొల్పిన పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్ (టి.ఎం.సి) నాలుగోసారి అధికారంలోకి రావడానికి నానా పాచికలు వేస్తున్నది. డి.ఎం.కె 2004 తర్వాత బిజెపి మతతత్వ రాజకీయాలను గట్టిగా వ్యతిరేకించే వైఖరి తీసుకుంటే టి.ఎం.సి బిజెపి తో మ్యాచ్ ఫిక్సింగ్‌తో పాలన చేస్తుంటుంది. అందుకే మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే ఈ రెండు చోట్ల పరిణామాలు ఆసక్తికరంగా వుంటాయి.

### తమిళనాడు వారసత్వం, కూటములు

బ్రిటిష్ వారి ప్రెసిడెన్సీ కాలం నుంచి తమిళనాడుకు రాజకీయ పాలనా ప్రాధాన్యత కొనసాగుతున్నది. ఎ.పి, కేరళ, కర్ణాటక వంటి మిగిలిన దక్షిణాది రాష్ట్రాలలో కొన్ని భాగాలు ఆ ప్రెసిడెన్సీలో భాగంగా వున్నవే. సామాజిక న్యాయం, సామ్యవాద భావజాలం కోసం పోరాటాలు అక్కడ బయలుదేరి వ్యాపించడం కూడా చూస్తాం. 1957లో కేరళలో తొలి కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడితే 1967లో తమిళనాడులో తొలి డి.ఎం.కె ప్రభుత్వం అన్నాదురై నాయకత్వాన ఏర్పడింది. తర్వాత కాలంలో కరుణానిధి, జయలలిత, పళనిస్వామి, స్టాలిన్‌ల నాయకత్వంలో ఈ పరంపర కొనసాగుతున్నది. కరుణానిధి హయాంలో ఎన్.డి.ఎ నుంచి బయటికి వచ్చాక మళ్లీ డిఎంకె అటువైపు చూడలేదు. జయలలిత వుండగా తర్వాత ఇప్పటికి కూడా అన్నా డి.ఎం.కె బిజెపితో సన్నిహితంగా వుంటున్నది. ఈ ఎన్నికలలోనూ డి.ఎం.కె వామపక్షాలు, కాంగ్రెస్ తదితర శక్తులతో లౌకిక కూటమి, అన్నా డి.ఎం.కె--ఎన్.డి.ఎ కూటమి ప్రధానంగా పోటీలో వున్నాయి. సీట్ల సర్దుబాటులో ఒడుదుడుకులు ఎదురైనా పరిష్కారం చేసుకుని కేంద్రం నిరంకుశత్వం, మతతత్వ రాజకీయాలపై ఈ కూటమి పోరాడుతున్నది. ఈ క్రమంలో సిపిఎం, సిపిఐ లకు గతంలో వున్న దానికన్నా ఒక స్థానం తక్కువ చేసి చెరి అయిదు చొప్పునే నిర్ణయించినా విశాల జాతీయ ప్రయోజనాల కోణంలో ముందుకు సాగుతున్నాయి. ఎన్నికల ముందు ప్రభుత్వంలో భాగస్వామ్యం వంటి పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన కాంగ్రెస్ తర్వాత తగ్గినట్టు కనిపిస్తుంది. ఇక కమల్‌హాసన్ మక్కల్ నీతి మయ్యం (ఎం.ఎన్.ఎం) శాసనసభకు పోటీ చేయకుండా మద్దతునిస్తున్నది. స్టాలిన్ తమకు ప్రేమతో స్థానాలు ఇవ్వగా తాము ప్రేమతోనే నిరాకరించామని కమల్ ప్రకటించారు. తమను రాజ్యసభకు పంపిన కారణంగా వాణిని దేశమంతా వినిపిస్తున్నామని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కూటమిలో డి.ఎం.కె 164, కాంగ్రెస్ 28, డి.ఎం.డి.కె 10, వి.సి.కె 8, ఎం.డి.ఎం.కె 4, ఐ.యు.ఎం.ఎల్, కె.ఎం.డి.కె, ఎం.ఎం.కె తలా రెండు చొప్పున, ఇంకో నాలుగు పార్టీలు ఒక్కొక్కటి చొప్పున పోటీ చేస్తున్నాయి. ఈ విధంగా చూస్తే అధికారంలో వున్నప్పటికీ డి.ఎం.కె అందరికీ చోటు కల్పించి తమ ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవడానికి అవసరమైన వ్యూహాలలో నిమగ్నమైంది.

మరోవైపున మాజీ ముఖ్యమంత్రి ఇ.వి. పళనిస్వామి నాయకత్వంలో అన్నా డి.ఎం.కె 167, బిజెపి 27, పి.ఎం.కె (చీలిక వర్గం) 18, శశికళ మేనల్లుడు దినకరన్ ఎ.ఎం.ఎం.కె 11 స్థానాలలో పోటీ చేస్తున్నాయి. జయలలిత మాజీ నెచ్చెలి శశికళ స్థాపించిన ఎ.ఐ.పి.టి.ఎం.ఎం.కె 21 చోట్ల పోటీ పెట్టి హడావుడి చేస్తున్నది. ఆకర్షణ, విశ్వసనీతయగల నాయకులు లేకపోవడం ఒక పెద్ద ప్రతిబంధకమైతే అనైక్యత కూడా ఈ కూటమికి పెద్ద సమస్యగా వుంది. చాలా హడావుడి చేసిన బిజెపి నాయకుడు అన్నామలైని కూడా టికెట్ ఇవ్వకుండా దూరం పెట్టడం అందుకో ఉదాహరణ మాత్రమే. తమిళనాడులో వివిధ కులాలు, గ్రూపులు వాటి నాయకుల చీలికలను బట్టి కూడా పార్టీలు పెట్టుకుంటూ పోవడం పరిపాటి.

### విజయ్ ఎఫెక్ట్?

ప్రధాన పోటీ ఈ రెండు కూటముల మధ్యనే అయినప్పటికీ ప్రముఖ కథానాయకుడు దళపతి విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగం (టి.వి.కె) తమిళనాడు ఎన్నికల దృశ్యాన్ని కాస్త తికమక చేసింది. యువతలో వున్న సినీ ఆకర్షణను ఉపయోగించుకుని విజయ్ పెద్ద పెద్ద మాటలతో హడావుడిగా మొదలెట్టారు. క్రైస్తవ, ముస్లిం ఓట్లను డి.ఎం.కె కు దూరం చేయడంలో ఆయన ప్రభావం వుంటుందని మీడియా కొన్ని జోస్యాలు చెప్పింది. బిజెపి కూడా విజయ్ జోసఫ్ అంటూ ఆయన మతాన్ని ప్రధానంగా ముందుకు తెచ్చే ప్రయత్నం చేసినా తర్వాత దాగుడుమూతలాడింది. అయితే తొక్కిసలాట ఘటన తర్వాత విజయ్ కొంత కాలం కనిపించకుండా పోయారు. తన ప్రధాన శత్రువు డి.ఎం.కె అంటూనే విజయ్ బిజెపి తో పొత్తు పెట్టుకోవడానికి నిరాకరించారు. లౌకిక విలువలకు కట్టుబడి వుంటానని తెలిపారు. ఆయన వైఖరి స్పష్టమైన తర్వాత కేంద్ర దర్యాప్తు సంస్థల తీరు మారింది. ఆయన చిత్రం జననాయగన్ విడుదల కూడా ఆగిపోయింది. ఇప్పుడు ఆ చిత్రం లీక్ కావడం వివాదంగా మారింది. కొన్ని నియోజకవర్గాలలో విజయ్ ప్రభావం డి.ఎం.కె విజయానికి దోహదం చేస్తుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఎ.పి ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కళ్యాణ్ కూడా తమిళనాడులో కాలూనడానికి విఫలయత్నం చేసి విరమించుకున్నారు. తమాషా ఏమంటే సనాతనం వివాదం దేశమంతటా రగిలిందిగానీ ఈ ఎన్నికలలో ఏ పార్టీ కూడా ఆ సంప్రదాయ వర్గాలకు ఒక్క టికెట్ ఇవ్వడానికి కూడా వెనుకాడింది. మరోవైపున 'సర్' పేరిట భారీగా ఓట్ల తొలగింపు కూడా విమర్శలకు కారణమైంది. ఏది ఏమైనా స్టాలిన్ మళ్లీ అధికారంలోకి వస్తారనే భావన బలంగా వినిపిస్తున్నది.

### బెంగాల్ మ్యాచ్ ఫిక్సింగ్

దేశంలో మరెక్కడా లేని వింత పరిస్థితి బెంగాల్‌లో చూస్తాం. ఎన్నికలు వస్తున్నాయనేంత వరకూ బిజెపి ఈసారి అధికారంలోకి వస్తుందని మీడియా ఊదరగొడుతుంది. తీరా దగ్గరకు వచ్చాక మరోసారి మమతా బెనర్జీనే అనే కథనాలు ప్రారంభిస్తుంది. బిజెపి నేతలు కూడా మొదట మమతపై చిందులు తొక్కుతారు. కానీ ఎలాంటి నిజమైన చర్యలు తీసుకోరు. త్రిశూల వ్యూహంతో దేశమంతటా తమకు నచ్చని ముఖ్యమంత్రులను కూడా అరెస్టులు చేసిన కేంద్ర సంస్థలు ఆరె.జి.కర్ ఆస్పత్రి వంటి దారుణ ఘటనల నుంచి రిక్రూట్‌మెంట్ స్కాం వంటి వాటి వరకూ ఇంకా వెనక్కు వెళితే శారదా చిట్స్ కుంభకోణం, రైల్వే కేటాయింపుల కుంభకోణాల వరకూ దేన్నీ చివరికంటా కొనసాగించరు. కాకపోతే ఈ మధ్యలో కొందరు నాయకులు అటూ ఇటూ మారతారు. ఇప్పుడు బిజెపి కి అతి కీలక నేతగా వున్న సువేందు అధికారి కూడ మమతా వారసుడుగా వెలుగొందిన ఆమె మేనల్లుడే! గవర్నర్లు, హైకోర్టు న్యాయమూర్తులు కూడా బెంగాల్‌లో ప్రత్యక్ష వ్యాఖ్యలు చేసి ప్రకంపనలు పుట్టిస్తారు. కానీ చివరకు కథ మామూలే. ముఖ్యమంత్రి మమత సరేసరి. పదవితో నిమిత్తం లేకుండా ఎక్కడికక్కడ దిగబడటం, ధర్నాలు చేయడం కాగితాలు లాక్కోవడం వంటివి చేసి వివాదాలు తీసుకొస్తారు. తీరా అంతా చడీచప్పుడు లేకుండా ముగిసిపోతుంది. శుక్రవారం నాడు హోం మంత్రి అమిత్ షా బెంగాల్‌లో తమ ఎన్నికల ప్రణాళిక విడుదల చేశారు. టిం.ఎం.సి నుంచి నిష్క్రమించి స్వంతంగా ఒక పార్టీ పెట్టుకుని బెంగాల్‌లో బాబ్రీ మసీదు నిర్మాణం వంటి వివాదాలకు కారకుడైన హుమాయున్ కబీర్ బిజెపి దగ్గర వెయ్యి కోట్లు తీసుకున్నానని చెప్పినట్టు ఒక వీడియో అదే సమయంలో వైరల్ అయింది. కబీర్‌తో పొత్తు పెట్టుకుని ఎన్నికలలో పాల్గొంటున్న మజ్లిస్ నాయకుడు అసదుద్దీన్ ఒవైసీ వెంటనే తన పర్యటన రద్దు చేసుకుంటున్నట్టు ప్రకటించారు. వాస్తవానికి ఒవైసీపై ఆ ఆరోపణ ఎప్పుడూ వుంటున్నదే. ఇవన్నీ కేవలం ఒక ద్విముఖ పోటీ వాతావరణం తీసుకురావడానికేనని, మూడవ పెద్ద శక్తిగా వున్న వామపక్షాన్ని పక్కకు

# మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్

మొదటిపేజీ తరువాయి

సోమవారం సాయంత్రం సచివాలయంలో ఆయన మంత్రులు, ఎంపిలు, ఇతర నాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం వెనుక రాజకీయ కుట్ర, వివక్ష ఉన్నాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించిన సీఎం రేవంత్, ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్ల ఆధారంగానే ఈ బిల్లును అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ఈ బిల్లును అమలు చేసి ఉంటే, మరింత మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యేవారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అప్పటికిప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదు..పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్ సభస్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా చాలా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. మహిళలనాయకత్వంలోపనిచేసిన పార్టీ కాంగ్రెస్.. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లోమహిళలకురిజర్వేషన్లుతీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు..బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలోమహిళారిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదన్నారు. ఇంతకాలం ప్రధాని మోదీ ఈ బిల్లును పట్టించుకోలేదు. 2023 లో మహిళారిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుఇచ్చింది.. 2026 జనాభాలెక్కల తర్వాతగెజిట్ ఆధారంగా మహిళారిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు... 2026జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011జనాభాలెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారు.. 2026జనాభా లెక్కలప్రకారం నిబంధనను సవరించుకుంటే 2029 లోక్ సభతో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలుచేయొచ్చన్నారు. ఇకపోతే 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని ఎన్డీయే చూస్తోందన్నారు. కానీ, 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కాంగ్రెస్ డిమాండ్ అని చెప్పారు. ఈ రెండింటినీ కలపడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉందని ఆక్షేపించారు. 33శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ రిజర్వేషన్లను ఆర్నెల్లలోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ పక్రియ చాలా ప్రమాదకర దిశలో వెళ్తోంది. చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం జరిగేలా మోదీ కుట్ర చేస్తున్నారు. కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు సమర్థంగా అమలు చేశాయి. ఉత్తరాదిలో అది సరిగ్గా అమలు కాకపోవడం వల్లే జనాభా విపరీతంగా పెరిగింది. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు వద్దని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా చెప్పాయి. దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత వల్ల మోదీ కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. ప్రతి రాష్ట్రంలో 50శాతం సీట్లు పెంచుతామని చెబుతున్నారు. ఇలా చేస్తే.. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో సీట్లు బాగా పెరగనున్నాయి. ఉత్తరాది,దక్షిణాది రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లలో అంతరం భారీగా పెరుగుతుందన్నారు. సీట్ల పెంపు తర్వాత దక్షిణాదిలో 195 లోక్‌సభ స్థానాలు అవుతాయి. ఉత్తరాదిలో సీట్లు 620కి పెరుగుతాయి. ఉత్తర, దక్షిణాది మధ్య ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం 412కి పెరుగుతుంది. ఎన్డీయే ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం ప్రాధాన్యం దక్కడం లేదు. కేంద్రంలోని కీలక శాఖలు ఏవీ దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వడం లేదు. సీట్లు పెంచాలనుకుంటే అఖిలపక్షాన్ని పిలిచి మాట్లాడాలి. ఏ ప్రాతిపదికన 50 శాతం సీట్లు పెంచుతారు? సీట్లు 50 శాతం పెంచాలని మోదీకి ఏ దేవుడు చెప్పాడు? 50శాతం సీట్లు పెంచితే ఉత్తరాది, దక్షిణాది మధ్య తీవ్ర అంతరం ఏర్పడుతుంది. దక్షిణాదిపై చూపుతున్న వివక్షతో దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్షను మరింత పెంచేలా భాజపా వ్యవహరిస్తోందన్నారు. దక్షిణాది రాష్ట్రాల పరిస్థితి.. పన్నులు కట్టడం, దిల్లీకి వెళ్లి సలాం కొట్టడం అన్నట్లుగా ఉంది. దీనికి మేం వ్యతిరేకం. దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఫైనాన్షియల్ కేపిటల్స్. ఉత్తరాది రాష్ట్రాలు పొలిటికల్ కేపిటల్స్. పొలిటికల్ కేపిటల్స్ ఎప్పుడూ ఫైనాన్షియల్ కేపిటల్స్‌ని తక్కువగా చూస్తాయి. దక్షిణాది రాష్ట్రాలు ద్వితీయ శ్రేణి పౌరులుగా మిగిలిపోతారని అన్నారు. హైబ్రిడ్ ప్రాతిపదికన సీట్లు పెంచాలనేది మా డిమాండ్. కొత్తగా

పెంచే సీట్లలో 50 శాతానికి జీడీపీని ప్రాతిపదికగా తీసుకోవాలి. కొత్తగా పెంచే సీట్లలో 136 సీట్లు జీడీపీ వృద్ధి ఆధారంగా పెంచాలి. మరో 136 సీట్లను జనాభా ప్రాతిపదికగా పెంచాలి. దేశానికి ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలను గౌరవించాలి. చిన్న రాష్ట్రాలకు కూడా న్యాయం జరిగేలా గతంలో సీట్ల కేటాయింపు జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియా సమావేశంల మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి, సీతక్క, పొంగులేటి, ఎంపిలు రఘురామిరెడ్డి, మల్లు రవి, సలహాదారు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలంటే బిజెపికి చిన్నచూపు

**15మంది బిజెపి అధ్యక్షులు మారినా..మహిళలకు చోటేది**

**ముఖ్య పదవుల్లో కూడా మహిళలకు చోటివ్వని బిజెపి**

**కాంగ్రెస్‌లో ఇందిర, సోనియాలు అధ్యక్షులుగా పనిచేశారు**

**బండి సంజయ్ విమర్శలు మాని నిజాలు తెలుసుకోవాలి**

**మీడియా సమవేశంలో సిఎం రేవంత్ రెడ్డి చురకలు**

సీట్ల పునర్విభజనలో పర్సంటేజీలు కాదు నెంబర్ ముఖ్యం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో నెంబర్ ముఖ్యం అంటూ.. వాజపేయి ప్రభుత్వం ఒక్క ఓటుతో పడిపోయిందని గుర్తు చేశారు. నెంబర్ లేకుండా రాజకీయాల్లో ఎవరూ ఎవరితోనూ చర్చలు చేయరని అన్నారు. ఇకపోతే ఇప్పటివరకు15 మంది బీజేపీ అధ్యక్షుల నియామకం జరిగింది.. కాని ఇప్పటివరకు భారతీయజనతా పార్టీ అధ్యక్షురాలి గా ఒక్క మహిళ నియామకంజరగలేదని సిఎం రేవంత్ చురకలంటించారు. బీజేపీకి మహిళ పట్లగౌరవం, చిత్తశుద్ధి ఉందో అర్థమౌతుందన్నారు. ఇందిరాగాంధీ, సోనియా గాంధీ నాయకత్వంలో అతి ఎక్కువ కాలం పనిచేసిన పార్టీ కాంగ్రెస్ మహిళలకు అన్యాయం చేస్తుందా.. అని ప్రశ్నించారు. బీజేపీకి మహిళను అధ్యక్షురాలిగా నియమించుకున్న తర్వాత బండి సంజయ్ మాట్లాడాలన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలుదక్షణాది రాష్టాల్లోని ఎస్సీ,ఎస్టీ, మహిళలకు వ్యతిరేకం.. అన్నారు. మా ఎంపీలు తెలంగాణను సాధించారు.. ఇప్పుడు పునర్విభజన పైన కూడా పోరాడుతారని సిఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలను కూడా ఐక్యం చేస్తాం అని అన్నారు. పార్లమెంట్ లో బిల్లును ఎలా ఆమోదిస్తారోచూస్తాం.. 60యేళ్లలోమహిళల కోసం కాంగ్రెస్ పార్టీ చాలా చేసింది..46యేళ్లలో ఒక్క మహిళను పార్టీ అధ్యక్షురాలిని బీజేపీచేయలేదు.. జనరల్ సెక్రటరీ ఆర్గనైజేషన్పదవి కూడా ఇవ్వలేదన్నారు. మహిళలను చిన్న చూపు చూడటమే బీజేపీలక్షణం.. ద్వితీయ శ్రేణి పౌరులుగా మహిళలను చూస్తున్నారు..స్వాతంత్ర్యం తెచ్చింది, రాజ్యాంగాన్ని తెచ్చింది, రిజర్వేషన్లుకల్పించింది కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దేశాన్ని కాపాడుకునే బాధ్యత కూడా కాంగ్రెస్ దే.. అన్నారు.

యాభై శాతంతో సీట్ల పునర్విభజన జరిగితే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు మోదీ ఇంటి ముందు బంట్రోతు లుగానిలబడాల్సివస్తుంది.. వాళ్ల అవసరం ఇక ముందు ఉండదన్నారు. అన్ని దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, పంజాబ్ లాంటి చిన్న రాష్ట్రాలకు కుదీనిపైన లేఖ రాస్తానని సిఎం రేవంత్ అన్నారు. గతంలోనియోజకవర్గాలపునర్విభజన మూడు సార్లు జరిగింది.. 1967 లో 520సీట్లకు పెంచారు,1976 లో 542సీట్లకుపెంచారు..తర్వాత సిక్కిం నుంచి ఒక సీటు పెరిగి 543 కి పెరిగింది.. 2001 లో వాజ్ పేయి పునర్విభజన పైన చట్టసవరణ చేశారు. దాని వల్ల 2009 లో తెలంగాణకు17 ఎంపీ సీట్లు , ఆంధ్రాకు25 ఎంపీ సీట్లు వచ్చాయి...తెలంగాణ కు 119 అసెంబ్లీ సీట్లు, ఏపీకి175శాసన సభ సీట్లు పెరిగాయి.. స్థూల ఉత్పత్తిలోఅత్యధికంగాభాగస్వామ్యం చేస్తున్న రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలి.. ఈశాన్య రాష్టాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనాభాప్రాతిపాదికన సీట్లు లేవు.. 100 శాతం జనాభాప్రాతిపదికన సీట్ల పెంపు జరగలేదు.. ప్రాతినిధ్యం కోసమే ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎంపీ సీట్లు ఇచ్చారని సిఎం గుర్తు చేశారు.

# ఆ బిల్లు 21వ శతాబ్దంలో

## అతి ముఖ్యమైన నిర్ణయం: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

భారత సరికొత్త చరిత్ర లిఖించడానికి అతి చేరువలో ఉందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈ 21వ శతాబ్దంలో అతి పెద్ద నిర్ణయాల్లో ఒకదానిని భారత్ తీసుకోబోతోందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు (ఔశీఎవఅం =వంవతీఋఞఅశీఅ దీఅశ్రీశ్రీ)ను ఉద్దేశించి సోమవారం దిల్లీలో నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

"భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారు. మహిళల రిజర్వేషన్ల బిల్లు అత్యావశ్యకం. సుదీర్ఘ కాలం తర్వాత ఈ బిల్లు వస్తోంది. ప్రతి పార్టీ దీన్ని ముందుకు తీసుకెళ్లాలి. 2029లోగా మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి. ఈ నిర్ణయం మహిళా శక్తి, గౌరవానికి అంకితం. దేశ పార్లమెంట్ ఒక కొత్త చరిత్రను సృష్టించేందుకు దగ్గర్లో ఉంది. సమానత్వంతో కూడిన భారతదేశానికి ఇదొక తీర్మానం. ఇక్కడ సామాజిక న్యాయం నినాదానికే పరిమితం కాదు. అది మన పనిసంస్కృతిలో ఒక భాగం. రాష్ట్ర శాసనసభల నుంచి దేశ పార్లమెంట్ వరకు దశాబ్దాల నిరీక్షణకు తెరదించే సమయం ఆసన్నమైంది. ఆ సమయం ఏప్రిల్ 16, 17, 18" అని మోదీ వెల్లడించారు.

"గతంలో ఇళ్లు పురుషుల పేర్ల మీదే ఉండేవి. భూమి, దుకాణం, కారు.. ఇలా ఏది చూసుకున్నా మగవాళ్ల పేరుమీదే ఉండేవి. అదంతా సహజమనే భావన ఉండేది. మేం పీఎం ఆవాస్ యోజన తీసుకువచ్చాం. దానికింద మహిళ పేరు మీదే ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు మేం ప్రాధాన్యం ఇచ్చాం" అని అన్నారు. ఇలా మహిళా సాధికారత కోసం తీసుకువచ్చిన పథకాల గురించి ప్రస్తావించారు. తాను కుటుంబ జీవితాన్ని జీవించకపోయినా.. ఆ వ్యవహారాలపై అవగాహన ఉందని ప్రధాని సరదాగా వ్యాఖ్యానించారు.

# అది రాజ్యాంగంపై దాడి

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రతిపాదన గురించి ప్రతిపక్షం ఒకసారి కాదు ఇప్పటికే మూడు సార్లు కేంద్రానికి లేఖ రాసింది. అయినా అందరికీ ఉపయోగపడే ఈ అభ్యర్థనను ప్రధాని తిరస్కరించారు. దానికి బదులుగా ప్రధానమంత్రి సంపాదకీయాలు రాయడం, రాజకీయ పార్టీలకు విజ్ఞప్తులు చేయడం, ఇతర సమావేశాలు నిర్వహించడం వంటివి చేస్తున్నారు. నిర్ణయాలు తీసుకునే విషయంలో 'నా మాటే నెగ్గాలి' అన్నట్టు ప్రధాని వ్యవహరించడం విచారకరం. రాజకీయ లబ్ధి కోసమే ఎన్నికల వేళ ఈ అంశాలపై కేంద్రం పార్లమెంట్‌లో చర్చ చేపట్టాలని చూస్తోంది" అంటూ సోనియా గాంధీ విమర్శలు గుప్పించారు.

రాజ్యాంగాన్ని నాశనం చేయడమే భాజపా లక్ష్యం

"లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళా ఎంపీలకు 33 శాతం సీట్లు కేటాయించాలనే ఆలోచనను ప్రతిపక్షం వ్యతిరేకించడం లేదు. 2027 జనాభా లెక్కలకు ముందు జరిగే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను మాత్రమే వ్యతిరేకిస్తున్నాం. అస్పష్టంగా అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేయడం మంచి పద్ధతి కాదు. 'నారీ శక్తి వందన అధినియమ్' సవరణ బిల్లును ఏప్రిల్ 16 నుంచి 18 వరకు జరిగే ప్రత్యేక సమావేశానికి బదులుగా, పార్లమెంట్ వర్షాకాల సమావేశంలోనే తీసుకురావాలి" అని సోనియా గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా రైలు

మొదటిపేజీ తరువాయి

గతంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు చొరవ తీసుకుని శ్రీకాకుళం నుంచి తిరుపతికి రైలు నడపాలని రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ని కోరారు. వెంటనే స్పందించిన రైల్వేమంత్రి ఈ ప్రతిపాదనలపై అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో రెగ్యులర్ రైలును మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈక్రమంలో తాజాగా శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్ నుంచి తిరుపతికి రైలు నంబర్ 17439/40 హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభమైంది. ఈ హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ ప్రతి ఆదివారం సాయంత్రం తిరుపతి నుంచి బయల్దేరుతుంది.. అలాగే ప్రతి సోమవారం శ్రీకాకుళం రోడ్డు నుంచి బయల్దేరుతుంది.

# దోపిడీ సొమ్ము నుంచి వైకాపా పుట్టింది: ప్రత్తిపాటి

మొదటిపేజీ తరువాయి

అమరావతి: అభివృద్ధి, సంక్షేమానికి తెదేపా మార్గదర్శిగా నిలిచిందని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. దోపిడీ సొమ్ము నుంచి వైకాపా పుట్టిందని ఆక్షేపించారు. అవినీతి చేసేందుకే జగన్ సీఎం అయ్యారని విమర్శించారు. తెదేపా సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమంలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. అవినీతిపరుడైన జగన్‌తో చంద్రబాబు పోరాడాల్సి రావడం బాధాకరమన్నారు. రాజధాని అవసరం లేదనే నాయకుడు కూడా ప్రజలకు అవసరం లేదన్నారు.

# శవరాజకీయాలుల్లో జగన్ దిట్ట

మొదటిపేజీ తరువాయి

జగన్ రెడ్డి చరిత్ర ఈ రాష్ట్రానికి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. ఆనాడు జగన్‌కు ఉన్న అధికార దాహం చూసే, ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్లు ఇచ్చి వైసీపీ అడ్రస్ గల్లంతు చేశారని అచ్చెన్నాయుడు విమర్శించారు. జనం ఆయనను ఛీత్కరించుకున్నా.. ఇంకా సిగ్గులేకుండా అమరావతిపై

అబద్దాలు, మావిగన్ అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారా..? అని ధ్వజమెత్తారు. అమరావతిని అక్షయపాత్రగా మార్చి తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే.. జగన్ అండ్ కో అవినీతికి అది కామధేనువులా కనిపించడం మీ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజలు పెట్టిన వాత ఇంకా పచ్చిగానే ఉందని, అది మర్చిపోయి మాట్లాడితే మళ్లీ అదే గతి పడుతుందని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# భద్రతపై ప్రత్యేక దృష్టి

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వానికి బండి సంజయ్ కొన్ని కీలక సూచనలు చేశారు. అన్ని ప్రధాన ఐటీ కంపెనీల హెచ్ఆర్ బృందాలతో తక్షణ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఉద్యోగుల భద్రతపై స్పష్టమైన విధానాలు రూపొందించాలని అన్నారు. ఉద్యోగుల ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏ కేసును కూడా దాచిపెట్టకూడదని చెప్పుకొచ్చారు. ఉద్యోగులు కార్యాలయాల్లో స్వేచ్ఛగా, భద్రతతో పనిచేసే వాతావరణం ఉండాలని బండి సంజయ్ కుమార్ సూచించారు. ఏ రకమైన ఒత్తిడి, వేధింపులు, దోపిడీకి అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అలాగే, బాధితులు ఒంటరిగా ఉండకుండా వారికి తగిన రక్షణ, మద్దతు అందించాలని సూచించారు. పలువురు ఉద్యోగులు ఇప్పటికే కార్యాలయాల్లో జరిగిన అనుభవాలను సోషల్ మీడియాలో పంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ హెచ్చరిక సంకేతాలను ప్రభుత్వం, కంపెనీలు నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఐటీ కంపెనీల యాజమాన్యాలు, హెచ్ఆర్ విభాగాలు ఉద్యోగుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని బండి సంజయ్ కుమార్ కోరారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా, వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాసిక్ కేసు నేపథ్యంలో వచ్చిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఐటీ రంగ భద్రతపై చర్చను మరింత పెంచాయని తెలిపారు. ఉద్యోగుల రక్షణ, కార్యాలయాల్లో పారదర్శకత, ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం వంటి అంశాలు ఇప్పుడు కీలకంగా మారాయని పేర్కొన్నారు.

# బిల్డర్స్ అసోసియేషన్ పేరుతో జోరుగా అక్రమ నిర్మాణాలు

- ప్రభుత్వ చట్టాలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు
- ఆర్థిక బలంతో అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న బిల్డర్లు
- బిల్డర్లు తీసుకున్న అనుమతులు ఎంత.? నిర్మాణాలు ఎంత.? వాస్తవాలు బహిర్గతం చేయాలి
- ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండి కొడుతున్న బిల్డర్లపై చర్యలేవి.?
- ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన బెదిరింపులకు దిగుతున్న బిల్డర్లు
- బిల్డర్లు చేసే అక్రమ నిర్మాణాలపై పూర్తిస్థాయిలో విచారణ చేయించాలి
- -సికింద్రాబాద్ జోన్ డీసీపీకి దళిత చైతన్య సంఘం పిర్యాదు

**సికింద్రాబాద్(95 న్యూస్)**



మున్సిపల్ చట్టాలను ఉల్లంఘిస్తూ, ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న బిల్డర్లపై(భవన నిర్మాణదారులపై)కట్టిన చర్యలు తీసుకోవాలని సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షితమూర్తికి దళిత చైతన్య సంఘం కోరింది. ఈ మేరకు దళిత చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ సోమవారం వారి బృందం మధుసూదన్,బాలకృష్ణలతో డీసీపీని కలిసి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ అని పెట్టుకుని జిహెచ్ఎంసి నిబంధనలు అసలు పాటించకుండా ఇష్టానుసారంగా భవన నిర్మాణాలు చేస్తున్నారని, వీళ్లు చేసే నిర్మాణాలు అక్రమం అని సంబంధిత జిహెచ్ఎంసి అధికారులకు ఎవరైనా ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు రాసిన వారిని బెదిరిస్తున్నారని డీసీపీకి వివరించారు. సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ అనే వ్యక్తి ఆర్ట్స్ కాలేజ్ రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే ట్రాక్ కు ఆనుకుని భారీ అక్రమ నిర్మాణమును నిర్మించాడు. జిహెచ్ఎంసి నుండి జీ ప్లస్ టూ అనుమతి తీసుకుని జిహెచ్ఎంసి చట్టానికి వ్యతిరేకంగా భారీ సెల్లార్ తవ్వారు. అలాగే మూడు అంతస్తులు అక్రమంగా,అదనంగా నిర్మించాడు. ఈ అక్రమ భవనంపై స్థానికులు పలుమార్లు జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేయగా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి ఆ భవనానికి నోటీసులు ఇచ్చి మూడు సార్లు సీజ్ కూడా చేశారు. అయిన ఆ నిర్మాణదారుడు అదేమీ లెక్క చేయకుండా నిర్మాణాన్ని పూర్తిచేసి ఫంక్షన్ హాల్ నిర్మించాడు. ఈ భవనం అక్రమ నిర్మాణం అని తాను జిహెచ్ఎంసి కమిషనర్ కు, సికింద్రాబాద్ జోన్, జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా సదరు నిర్మారుడు ఆ విషయం తెలుసుకుని ఇతరులతో తనకు ఫోన్ చేపించారు. నేను అతనికి లొంగక పోవడంతో చేసేదేమీ లేక తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో, సికింద్రాబాద్ జోన్ డిసిపి కి కూడా పిర్యాదు చేశారని ముప్పిడి తెలిపారు. ఇదే కాకుండా బిల్డర్స్ అసోసియేషన్ పేరుతో ఏర్పాటు చేసిన అసోసియేషన్ లో ఉన్న బిల్డర్లు అందరూ అక్రమ నిర్మాణాలు చేస్తూ ఎవరైనా ఫిర్యాదు చేసిన రిపోర్టర్లు పత్రికలలో కథనాలు రాసిన వాళ్లని బెదిరించడం, భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుందని వాళ్ల మాట వినకుంటే వాళ్లపై పగని పెంచుకొని అక్రమ కేసులు పెడుతున్నారని వివరించారు. బిల్డర్స్ అసోసియేషన్ లో ఉన్న సభ్యుల పూర్తి వివరాలు సేకరించి వాళ్లు తీసుకున్న అనుమతులు ప్రస్తుతం నిర్మాణాల పరిస్థితి పై పూర్తిగా ఎంక్వయిరీ చేసి తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిసిపిని కోరారు. వెంటనే స్పందించిన డిసిపి జిహెచ్ఎంసి అధికారుల నుండి భవన నిర్మాణ అనుమతుల నకలు తీసుకుని ప్రస్తుత వాటి నిర్మాణ పరిస్థితి తెలుసుకొని కావాలని తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**95న్యూస్ చేగుంట ప్రతినిధి ఏప్రిల్ 13,**





చేగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల లో ప్రతిభ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ తెలిపారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో పల్లవి కి 953, మాదేహ అస్మాస్ కు 945,కంప్యూటర్ సైన్స్ లో హేమలత 953,సారిక 931,ఎంపీసీ మొదటి సంవత్సరం నవ్య 451, ఇందుశ్రీ ,449,కార్తీక్ హెచ్ ఈ సి లో 441, మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ .ప్రతిభ సాధించిన విద్యార్థులకు కళాశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్ Arrive&Alive కార్యక్రమంలో లో భాగంగా

## పోలీస్ అధికారి బ్రహ్మం పర్యవేక్షణలో రోడ్డు భద్రత

**95 న్యూస్ చేగుంట ప్రతినిధి 13.04.2026**

చేగుంట మండలం అనంతసాగర్ గ్రామపంచాయతీలో రోడ్ సేఫ్టీ పై సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించగలరు ఈ సభను ఉద్దేశించి గ్రామంలో సభ్యులతో రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేశారు

రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులతోపాటు వార్డు సభ్యులు, వాహన డ్రైవర్లు, అధికారులు, గ్రామస్తులతో గ్రామ సభ ఏర్పాటు .రోడ్డు భద్రత ప్రతిజ్ఞ

రోడ్డు ప్రమాదాలు- నివారణ చర్యలపైన, ట్రాఫిక్ రూల్స్ పైన గ్రామ సభలో చర్చించరు.

గ్రామంలో ప్రతి ఒక్కరు బైక్ రైడింగ్ సమయంలో రైడర్ తో పాటు వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విధంగా, ఫోర్ వీలర్ డ్రైవింగ్ చేసే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించే విధంగా చర్చించి, తీర్మానం .

స్కూలు బస్సులు ,ఆటోలు లారీలు, ట్రాక్టర్లు నడిపే డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించే విధంగా, డ్రంక్ అండ్ డ్రైవ్ లేకుండా డ్రైవింగ్ చేసే విధంగా చర్చించి, తీర్మానం



గ్రామ పరిధిలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను బ్లాక్ స్పాట్ గుర్తించవలెను.

రోడ్డుకు అడ్డంగా పెరిగిన పిచ్చి మొక్కలు చెట్లను తొలగించుటకు గ్రామపంచాయతీ చర్యలు గైకొనవలెను.

రోడ్డుపక్కన గల ప్రమాదకర పాతబావులను పూడ్చుటకు చర్యలు తీసుకోవాలని.



పోలీస్, నేషనల్ హైవేస్, ఆర్ అండ్ బి పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్, ఐ=ఐూ, రెవెన్యూ అధికారులతో రోడ్ సేఫ్టీ కమిటీ సమన్వయం చేసుకొని గ్రామ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీధర్ ఉప సర్పంచ్ స్వామి సెక్రటరీ రాజేష్ పోలీస్ శాఖ బ్రహ్మం వార్డు సభ్యులు మాజీ మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు గ్రామ యువత పాల్గొన్నారు

## కంపెనీ యజమాన్యం ముడి సరుకులు తరలిస్తుండగా అడ్డుకున్న విద్యుత్ అధికారుల





**95న్యూస్ చేగుంట ప్రతినిధి ఏప్రిల్ 13**


చేగుంట మండల పరిదిలోని రెడ్డిపల్లి గ్రామ శివారులో గల కారబొన్ రిసోర్సస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు రాష్ట్ర విద్యుత్ సంస్థకు 20 కోట్ల రూపాయలు బాకీ ఉండగా , కౌశిక్ గోష్ కంపెనీ లాస్ట్ నడవడం వల్ల హైకోర్టులో స్పెషల్ పిటిషన్ దాఖలు చేశారు, హైకోర్టు 31 మార్చ్ 26 నాడు బ్యాంక్ గ్యారంటీతో ఏడు కోట్ల రూపాయలు తో సెటిల్మెంట్ చేసుకోవడానికి తీర్పు ఇచ్చింది, కానీ రామయంపేట్ ఏ డి ఆదయ్య మాట్లాడుతూ మాకు అధికారికంగా ఎలాంటి అనుమతులు రాలేదన్న మీరు కంపెనీలో ఉన్న ముడి సరుకులను తరలిస్తుండగా అడ్డుకోవడం జరిగిందని తెలిపారు, కంపెనీ యజమాని కౌశిక్ గోషే మాట్లాడుతూ మాకు హైకోర్టు అనుమతులు ఇవ్వడంతోనే ముడి సరుకులు తరలిస్తున్నామని దీన్ని అడ్డుకోవడం చట్టరీత్య వ్యతిరేకమని అన్నారు, విషయం తెలుసుకున్న చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి ఎలాంటి గొడవలు జరగకుండా కల్పించారు

## సింగిరెడ్డి శ్రీనివాసరావు,రమాదేవి గారుని పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీ బేబినాయన.



బొబ్బిలి మండలం, పిరిడి గ్రామానికి చెందిన సింగిరెడ్డి శ్రీనివాసరావు, రమాదేవి గార్ల కుమారుడు సింగిరెడ్డి సాయి శ్రీహరికృష్ణ అమెరికాలో ప్రమాదవశాత్తు మృతిచెందారు.. ఈరోజు. శాసనసభ్యులు శ్రీ ఆర్. వీ. ఎస్. కె. కె. రంగారావు (బేబీ నాయన)లిపిరిడిలో వారిని పరామర్శించడం జరిగింది.. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి గౌరవ మంత్రి శ్రీ లికొండపల్లి శ్రీనివాస్ గారుతో మరియు సంబంధిత అధికారులతో సంప్రదిస్తున్నానని వారికి భరోసా ఇచ్చారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు



**95 న్యూస్ పరిగి**

పరిగి మండలం రూప్ ఖాన్ పెట్ గ్రామపంచాయతీ పరిధిలోని 5వ వార్డులో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమైనాయి. వార్డు సభ్యుడు సాయి గణేష్ మాట్లాడుతూ... ప్రజల సమస్యను పరిష్కరించే దిశగా సర్పంచ్ తీసుకున్న నిర్ణయానికి అభినందనీయమని తెలిపారు. గ్రామంలో దుర్వాసన తో ప్రజలను ఇబ్బంది పెట్టిన మోరీల స్థానంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం జరిగింది. ప్రజల ఆరోగ్యం దెబ్బతినకుండా అంటువ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవడమే నా ప్రధాన లక్ష్యం అని అన్నారు. పరిగి మండలంలో రూట్ ఖాన్ పెట్ గ్రామపంచాయతీ ఐదో వార్డును ఆదర్శ వార్డు గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# అన్న క్యాంటీన్ లో షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ బేబినాయన

బొబ్బిలి పట్టణంలో ఉన్న “అన్న క్యాంటీన్” ఆవరణలో ప్రజలు భోజనం చేసేందుకు నూతన షెడ్డును గౌరవ శాసనసభ్యులు శ్రీ లిఆర్. వీ. ఎస్. కె. కె. రంగారావు (బేబీ నాయన) ఈరోజు ఉదయం ప్రారంభించారు.. “అన్న క్యాంటీన్” ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సమయంలో ప్రజలతో మాట్లాడినప్పుడు, ఎండ తీవ్రత కారణంగా “అన్న క్యాంటీన్” లో భోజనం చేసేవారు ఇబ్బంది పడుతున్న సంగతి ఎమ్మెల్యే శ్రీ బేబీనాయనదృష్టికి రాగా.. వెంటనే, మున్సిపల్ అధికారులతో మాట్లాడి షెడ్డును ఏర్పాటు చేయాలని ఆదేశించగా, నెలరోజులలో ఆ షెడ్డు పనులను పూర్తిచేసి, ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మానస పుత్రిక అయిన అన్న క్యాంటీన్ ద్వారా పేద ప్రజలకు తక్కువ ధరకు భోజనం అందించగా, గత ప్రభుత్వ హయాంలో దానిని నిర్వీర్యం చేశారని, మళ్లీ కూటమి అధికారంలోకి వచ్చాక అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించి పేద ప్రజలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని అన్నారు.. అలాగే, ఎండలో



భోజనం చేస్తున్న ప్రజలకు ఇబ్బంది లేకుండా షెడ్డును నిర్మించాలని సూచించగానే, నెలరోజులలోపే పూర్తిచేసిన మున్సిపల్ కమిషనర్ మరియు ఇంజనీరింగ్ సిబ్బందిని అభినందించారు. అనంతరం, మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ సిబ్బంది ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి , మాజీ మున్సిపల్ చైర్మన్ రాంబర్కి శరత్ , రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సుంకరి సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా కార్యక్రమాలపై అవగాహన :డీఎస్పీ. శ్రీనివాస్



**95 న్యూస్ పరిగి**

పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్హెచ్ 163 కి కనెక్ట్ అయ్యే ప్రాంతంలో “అరైవ్ - అలైవ్” రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా

ఈ కార్యక్రమం గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేశారు. రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సిగ్నల్స్, సైన్ బోర్డులు అక్సిడెంట్ ప్రోన్ ఏరియాలు, మద్యం సేవించి డ్రైవింగ్, స్పీడ్ లిమిట్స్, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్, డాక్యుమెంట్లు తీసుకెళ్లడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాస్, సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై. మోహన్ కృష్ణ, గ్రామ సర్పంచ్ అలవేలు, ఉపసర్పంచ్ మహిపాల్ , గ్రామ కార్యదర్శి మొగులయ్య,నాయకులు జి. వెంకట రాములు, నర్సింలు,మాణిక్యం, శ్రీనివాస్ రెడ్డి ,రామచంద్రయ్య, ప్రభు, వెంకటయ్య, లక్ష్మయ్య, స్కూల్ సిబ్బంది, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత కొరకు బారికేడ్లు విరాళంగా ఇచ్చిన చత్రాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు

**95 న్యూస్ పరిగి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిగి లో రోడ్డు ప్రమాదాల నివారణ ట్రాఫిక్ భద్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా చత్రాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు పరిగి పోలీస్ స్టేషన్ వారికి ట్రాఫిక్ బ్యారికేడ్లు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ బ్యారికేడ్లను పోలీసు, ఆర్టీవో, మున్సిపల్ శాఖల అధికారులు ఉమ్మడిగా ప్రారంభించి పరిగి పట్టణంలోని కీలక జంక్షన్లలో ఏర్పాటు చేశారు. ఇది రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేస్తుందని వారు తెలిపారు.

చత్రాజీ హాస్పిటల్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేసిన అధికారులు. అదేవిధంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామంలో “అరైవ్ అలైవ్”రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించిన డీఎస్పీ శ్రీనివాస్,సిఐ. శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై. మోహన్ కృష్ణ.




## బోరు మోటర్ కు మరమ్మత్తులు

### కౌన్సిలర్ ఆరిఫ్ పటేల్

**95 న్యూస్ పరిగి**



వేసవికాలం నేపథ్యంలో మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు పెద్ద వాగు వద్ద ఉన్న బోరు మోటర్ కాలిపోవడంతో వెంటనే కౌన్సిలర్ ఆరిఫ్ పటేల్ మున్సిపల్ సిబ్బంది ద్వారా మరమ్మత్తులు చేయించారు. మల్లెమోని గూడ గ్రామానికి నీటి సౌకర్యం కల్పించినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజ్మీర్, రియాజ్ ,వాటర్ మ్యాన్ మైనోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# రాజా యూత్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం





మహబూబాబాద్ జిల్లాస్థానికంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న రాజా యూత్ అసోసియేషన్ సమాజ సేవలో ముందంజలో నిలుస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. అసోసియేషన్ సభ్యులు సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ, అవసరమైన సమయంలో సహాయం అందిస్తున్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంటరి మహిళలు, వృద్ధులకు రేషన్ మరియు కిరాణా సరుకులు తెచ్చుకునేందుకు ప్రత్యేక ట్రాన్స్పోర్టేషన్ సదుపాయం కల్పించడం విశేషం. అదేవిధంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సహాయం అందిస్తూ సేవాభావాన్ని చాటుతున్నారు. ఇస్లావత్ రవీందర్ అకాల మరణం అనంతరం వారి కుటుంబానికి రాజా యూత్ అసోసియేషన్ భరోసాగా నిలిచి సుమారు రూ. 50,000 ఆర్థిక సహాయం అందించింది. అలాగే వారి 18 నెలల చిన్నారి భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం కింద రూ. 25,000 ఫిక్స్ డిపాజిట్ చేయించడం అభినందనీయమైన చర్యగా నిలిచింది. ఇక బాధవత్ చరణ్ రోడ్డు ప్రమాదంలో మరణించిన సందర్భంలో, వారి కుటుంబానికి అండగా నిలిచి హాస్పిటల్ ఖర్చులను భరించడం ద్వారా అసోసియేషన్ మానవతా విలువలను చాటింది. ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా మూడు సంవత్సరాలుగా నిలిచిపోయిన హనుమాన్ దేవాలయ పూజలను పునఃప్రారంభించి, ప్రతి మంగళవారం మరియు శనివారం పూజలు నిర్వహించేలా చర్యలు తీసుకుంది. పూజారి నియామకం ద్వారా ఆలయ సేవలను నిరంతరం కొనసాగిస్తోంది. గ్రామం/తండాలో ఐక్యత పెంపొందించడం, యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, సమాజంలో బాధ్యతాయుత భావన పెంచడం వంటి కార్యక్రమాలను కూడా అసోసియేషన్ విజయవంతంగా నిర్వహిస్తోంది. మరణించిన కుటుంబాలకు పరామర్శ, అవసరమైన చోట సహాయం, మార్గదర్శకత్వం అందించడం వంటి మానవతా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి. అదేవిధంగా సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చట్టపరమైన విషయాల్లో సభ్యులకు సూచనలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, "మన తండాలో ఉన్న మేధావులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు సమాజ అభివృద్ధి కోసం ముందుకు రావాలి. గవర్నమెంట్‌కు చెల్లించే పన్నుల్లో కొంత భాగాన్ని సమాజ సేవకు వినియోగిస్తే తండా అభివృద్ధికి దోహదం అవుతుంది. ప్రతి ఒక్కరు తమ పుట్టిన నెలలో అయినా కొంత మొత్తాన్ని సమాజ సేవకు కేటాయించాలి" అని సూచించారు. అసోసియేషన్ కార్యకలాపాల్లో 100 శాతం పారదర్శకత పాటిస్తామని, ప్రతి రూపాయికి పూర్తి లెక్క ఉంటుందని వారు హామీ ఇచ్చారు. "సేవే మా లక్ష్యం. సమాజమే మా బలం" అనే నినాదంతో రాజా యూత్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. అసోసియేషన్ నాయకత్వం:తేజవత్ సురేందర్ చీఫ్ అడ్వైసర్బానోత్ కృష్ణ చీఫ్ అడ్వైసర్తేజవత్ జిత్తు యూత్ ప్రెసిడెంట్బానోత్ వరుణ్ వైస్ ప్రెసిడెంట్బానోత్ విష్ణు యూత్ కోఆర్డినేటర్బానోత్ జితేంద్ర ప్రసాద్ జనరల్ సెక్రటరీఇస్లావత్ వీరేందర్ జాయింట్ సెక్రటరీనవీన్ ఆర్గనైజింగ్ సెక్రటరీరమేష్ ఇస్లావత్ ట్రెజరర్అడ్వైజర్స్:అజ్మీరా కృష్ణ, తేజవత్ నందుఇతరులు:ఇస్లావత్ నరేష్ సోషల్ మీడియా ఇంచార్జ్ బానోత్ మనోహర్, బాధవత్ నరేష్ కల్చరల్ ఇంచార్జ్

# ప్రయాణంలో భద్రతా నియమాలు తప్పనిసరి హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలి





రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరు ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని తీదేడు గ్రామ సర్పంచ్, గ్రామ భద్రత కమిటీ చైర్మన్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తీదేడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ భద్రత కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన మరియు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టానికి దారితీస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవడం తమ భద్రతకే కాకుండా కుటుంబ సభ్యుల భవిష్యత్తుకూ అవసరమని తెలిపారు. యువత ప్రత్యేకంగా ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో రహదారుల పరిస్థితి మెరుగుపర్చడం, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించడం, రాత్రి వేళల్లో వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాల్లో గ్రామస్తులు ముందుకు వచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. గ్రామ భద్రత కమిటీ సభ్యులు రోడ్డు భద్రతపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, వార్డు సభ్యులు మాదగోని కృష్ణ గౌడ్, సందె లక్ష్మయ్య, మర్ల యాదగిరి, గ్రామ పోలీస్ అధికారి విజయ్, ఉపాధ్యాయుడు శ్రీరాములు, ఆశా వర్కర్ గంటెల భాగ్యమ్మ, ఆర్ఎంపీ డాక్టర్ సందె శ్రీశైలం తదితరులతో పాటు గ్రామ పెద్దలు మద్రు రామారావు, తిరుమణి పాపయ్య, సిమర్ల శ్రీను యాదవ్, దాసరి ముత్తయ్య, రెడ్డి పరమేష్, ఇడమోని శ్రీను, వీరమల్ల వెంకటయ్య, వలమోని వెంకటయ్య, వలమోని యాదగిరి, శివర్ల రమేష్, శివర్ల రాములు, గుణమోని శ్రీను, పంబాల చెన్నయ్య, సందె దేవయ్య, శివర్ల నర్సింహా, బొడ్డు నర్సింహా, రాశిక మల్లయ్య, జక్కుల రాములు, వలమోని నర్సింహా, రాశిక రాములు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం




మహబూబాబాద్, జిల్లాలోని విద్యార్థులందరికీ రోడ్డు భద్రత మరియు సురక్షిత ప్రయాణానికి సంబంధించి అవగాహన కల్పించుట కొరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో మండల విద్యా శాఖధికారులు మరియు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల కు జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి జిల్లాలోని 18 మండలాల మండల విద్య శాఖ అధికారులు మరియు సుమారు 70 ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ మాట్లాడుతూ పాఠశాలలు అన్నీ తప్పనిసరిగా స్కూల్ జోన్ అనే బోర్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని స్కూల్ కి వచ్చే రోడ్డుపై డివైడర్స్ కానీ స్పీడ్ బంప్స్ గాని ఏర్పాటు చేయాలని, ఈనెల 15వ తారీఖున జిల్లాలోని అన్ని పాఠశాలల్లో చైల్డ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి విద్యార్థులకు రోడ్ సేఫ్టీ అవగాహన కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలల బస్సులు తగిన విధంగా ఫిట్నెస్ ఉండేలా చూసుకోవాలని, పాఠశాలలో రకరకాల కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రూరల్ ఎస్పై అంజలి మాట్లాడుతూ విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులు అందరూ, మరియు పాఠశాలల సిబ్బంది అందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా అవగాహన కలగజేయాలని, విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ వంటి పోటీలు నిర్వహించాలని వారిలో రోడ్ సేఫ్టీ పై అవగాహన పెంపొందించాలని సూచించారు.

ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల బస్సులు తప్పనిసరిగా ఫిట్నెస్ ఉండేలా చూసుకోవాలని బస్సులలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని పాఠశాలల్లో నిర్వహించే కార్యక్రమాలలో రవాణా శాఖ లేదా పోలీస్ సిబ్బందిని భాగస్వామ్యం చేయాలని పేర్కొన్నారు.

జిల్లా సైన్స్ ఆఫీసర్ బి అప్పారావు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో రోడ్ సేఫ్టీ అంబాసిడర్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ కు సంబంధించిన డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించాలని వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని రోడ్ సేఫ్టీ డే రోజున రోడ్ సేఫ్టీ బ్లడ్ నిర్వహించాలని వినూత్న విధానంలో విద్యార్థులకు రోడ్డు మరియు భద్రత నియమాలు తెలియపరచాలని వాటికి సంబంధించిన పోస్టర్ కాంపిటీషన్స్ డ్రామా మరియు స్కిట్స్ నిర్వహించాలని తెలిపారు.

# ప్రతి ఒక్కరు రహదారి భద్రత నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలి,






**జైపూర్ ఏసిపి ఏ. వెంకటేశ్వర్లు,**

వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జైపూర్ ఏసిపి ఏ. వెంకటేశ్వర్లు అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం భీమారం మండలం భీమారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అరవై అలైవ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జైపూర్ ఏసిపి ఏ. వెంకటేశ్వర్లు , మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను పాటించాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ – అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడపాలని, రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ప్రభుత్వం సురక్షితమైన ప్రయాణం కొరకు రహదారులు నిర్మించిందని, ఈ క్రమంలో రహదారులపై కేజ్ వీల్స్ నడపకూడదని, నిబంధనలు ఉల్లంఘించి రహదారులకు దెబ్బతినేలా వాహనాలు నడిపినట్లైతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, వాహనదారులు మద్యం సేవించి, మొబైల్ వినియోగిస్తూ వాహనాలు నడపకూడదని తెలిపారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారులపై పరిమిత వేగాన్ని పాటించాలని, రవాణా వాహనాలు పరిమిత లోడ్ రవాణా చేయాలని తెలిపారు. పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులై వాహనాలను నిబంధనలకు లోబడి జాగ్రత్తగా నడపాలని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, అనుభవానికి ప్రమాదానికి సంబంధం లేదని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమారం సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి, ఎంపీడీవో

# హక్కుల కోసం పోరాటం చేసిన విద్యుత్ ఉద్యోగులు.



**95 న్యూస్ ఏప్రిల్ 13. సంగారెడ్డి జిల్లా స్టాపర్ కె గోపాల్**

జహీరాబాద్ నియోజకవర్గం సబ్ స్టేషన్ ఎదుట ఉద్యోగులు తమ సమస్యను పరిష్కరించుకుంటూ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేయడం జరిగింది హక్కుల కోసం తమ వృత్తిని సైతం లెక్కచేయకుండా సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేయడం సంచలనం లేపింది.

ఈ విషయంపై కార్మికులకు న్యాయం జరిగేంత వరకు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని కార్మికుల ఆజ్ఞాపన. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గాని సంబంధిత అధికారులు గానీ వెంటనే స్పందించి కార్మికులకు న్యాయం చేయగలరని వారి విజ్ఞప్తి.

## బొబ్బిలి డీఎస్పీ రాకోటి గోవిందరావు, బాడంగి మండలం సీ,డీ,పీ,వో ఎల్.సుజాత,

### ఎమ్మెల్యే- బేబీనాయన ని బొబ్బిలి కోటలో కలిశారు...!



**విజయనగరం /బొబ్బిలి.**

బొబ్బిలి సబ్–డివిజన్ నూతన డీఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన రాకోటి గోవిందరావు సోమవారం సాయంత్రం బొబ్బిలి కోటలో శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) ని మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే, బాడంగి మండలం నూతన సీడీపీఓ గా భాధ్యతలు స్వీకరించిన ఎల్.సుజాత కూడా ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిశారు.

అనంతరం, ప్రముఖ గాయని స్వర్గీయ ఆశా భోంస్లే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# రైలు క్రిందపడి వ్యక్తి మృతి..!



**విజయనగరం/ :**

బొబ్బిలిపట్నం స్థానిక ఇందిరమ్మ కాలనీ సమీపంలో సోమవారం ఒక మగ వ్యక్తి రైలు క్రిందపడి మృతి చెందాడు. ఈ సంఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించారు. రైల్వే పోలీస్ బి ఈశ్వరరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. రైలు కింద పడి మృతి చెందిన వ్యక్తి తెర్ల మండలం, తెర్లాం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన గో0డేల భాను శంకర్ (23) గా గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ యొక్క మృతదేహాన్ని స్థానిక సిహెచ్సికి సేవ పంచనామా నిమిత్తం తరలించినట్లు తెలిపారు.

# జంక్ ఫుడ్ పై అవగాహన సదస్సు



**95న్యూస్ చేగుంట ప్రతినిధి ఏప్రిల్ 13**

చేగుంట మండలం అనంసార్ గ్రామంలో జంక్ ఫుడ్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన అంగన్వాడి టీచర్ చంద్రకళ ఈ రోజుల్లో చాలామంది జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకుంటున్నారని దానివల్ల కలిగే నష్టం మన ప్రాణాలకే ప్రమాదమని చంద్రకళ పేర్కొన్నారు జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ మరియు మన బాడీలో ఎక్కువ శాతం కొవ్వు పెరగడం వస్తుందని దానివల్ల గుండె సంబంధిత వ్యాధులు మరియు క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు ఎక్కువగా చిన్న పిల్లలు ఈ ఫుడ్ వల్ల అనారోగ్యం పాలవుతున్నారని అంగన్వాడి టీచర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీధర్ ఉప సర్పంచ్ స్వామి గ్రామ సెక్రెటరీ రాజేష్ గ్రామ వార్డు సభ్యులు పెద్దలు యువత పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబంలో పుట్టి ర్యాంకు సాధించి



**95 న్యూస్ పరిగి**

పరిగి మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం అయినా మడిగల సురేష్ బాబు మాధవి ల కుమారుడు నిఖిల్ పదవ తరగతి గోన్ సోలా, ఇంటర్మీడియట్ తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ జాఫర్ పల్లి, డిగ్రీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైదాబాద్ హైదరాబాదులో విద్యా పూర్తిచేసి ఉపాధ్యాయుడు నాగ్ ప్రోత్సాహంతో ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్లో సూపర్డెంట్ గా ఉద్యోగాన్ని సాధించారు. నిఖిల్ తల్లిదండ్రులు చిన్న టీ కొట్టు నడుపుకుంటూ తన కుమారుడిని చదివించారు. వీరిని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం. సత్యనారాయణ రెడ్డి నిఖిల్ నీ వారి తల్లిదండ్రులను సన్మానించారు.

# మహిళ ల నాయకత్వంలో పనిచేసిన పార్టీ కాంగ్రెస్

## ప్రెస్ మీట్ లో సీఎం రేవంత్ రెడ్డి

నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లు పైన పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రం హడావుడి చేస్తోంద ని విమర్శించారు కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన ను రెండింటిని ఒకటిగా చూపించి ప్రతిపక్షాలు సహకరించడం లేదని ప్రచారం చేస్తున్నార ని ఈ రెండు అంశాలు ఒకదానికి ఒకటి సంబంధం లేనివి.రెండింటిని విడదీసి వేరు వేరుగా చర్చించి అమలు పైన విధివిధానాలపైన ఒక సూచన చేస్తున్నాన ని రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ..అని అప్పటికి ప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేద అని తెలిపారు పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ.. దేశ ప్రధానిగా, రాష్ట్రపతి గా, లోక్ సభ స్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లు గా చాలా రాజ్యాంగ బద్దమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించింద ని అన్నారు మహిళ ల నాయకత్వంలో పనిచేసిన పార్టీ కాంగ్రెస్.రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తీసుకువచ్చార ని సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభ లో ఆమోదించార ని బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేద ని ఆరోపించారు ఇంత కాలం మోదీ ఈ బిల్లును పట్టించుకోలేద ని ఆరోపించారు 2023 లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇచ్చింద ని అన్నారు 2026 తర్వాత జనాభా లెక్కల తర్వాత గెజిట్ ఆధారంగా మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశార ని 2024 లోక్ సభ ఎన్నికల్లో 543 లోక్ సభ సభ్యుల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తే 181 మహిళలు ఎన్నిక అయ్యేందుకు అవకాశం ఉండేద ని చట్టాన్ని లోక్ సభలో ఆమోదించినప్పుడే అమలు చేయకుండా పిట్టింగ్ పెట్టి మహిళలకు రిజర్వేషన్లు దూరం చేసింద ని మండిపడ్డారు 2026 జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారు..2026 జనాభా లెక్కల ప్రకారం నిబంధనను సవరించుకుంటే 2029 లోక్ సభతో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలు చేయొచ్చు.అని చెప్పారు మహిళా రిజర్వేషన్లు, పునర్విభజన ను కలపడంతో రాజకీయ కుట్ర ఉంది. 2026 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్ల బిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు కట్టుబడి




ఉంటాం..అని మహిళల రాజకీయ సాధికారితకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది..నియోజకవర్గాల పునర్వభజన ను ప్రధాని మోదీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నాడు.. గతంలో నియోజకవర్గాల పునర్విభజన మూడు సార్లు జరిగింద ని గుర్తు చేశారు 1967 లో 520 సీట్లకు పెంచారు,1976 లో 542 సీట్లకు పెంచారు.. తర్వాత సిక్కిం నుంచి ఒక సీటు పెరిగి 543 కి పెరిగింద ని దక్షణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పకడ్బందీగా అమలు చేయడం వల్ల జనాభా తగ్గింది.. ఉత్తరాధిలో కుటుంబ నియంత్రణ అమలు కాకపోవడంతో జనాభా విపరీతంగా పెరిగింద ని ఇందిరాగాంధీ ఈ విషయాన్ని గమనించి లోక్ సభ సీట్ల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన చేయాలని నిర్ణయం తీసుకున్నార ని 25 ఏళ్ల వరకు సీట్ల పెంపును ఇందిరాగాంధీ నిషేధించార ని జనాభా ప్రాతిపదికన సీట్ల పునర్విభజన జరగొద్దనే సీట్లను ని 2001 లో వాజ్ పేయి పునర్విభజన పైన చట్ట సవరణ చేశార ని అన్నారు దాని వల్ల 2009 లో తెలంగాణకుచ 17 ఎంపీ సీట్లు , ఆంధ్రాకు 25 ఎంపీ సీట్లు వచ్చాయ ని తెలంగాణ కు 119 అసెంబ్లీ సీట్లు , ఎపీకి 175 శాసనసభ సీట్లు పెరిగాయ ని 2026 వరకు చట్టపరంగా సీట్ల పెంపు పైన నిషేధం విధించారు.జనాభా ప్రాతిపదికన సీట్ల పునర్విభజన కు ఒప్పుకోమని దక్షణాది రాష్ట్రాలు నిరసన తెలపడంతో పాటు ప్రధానికి లేఖ రాశాయ ని తెలిపారు మేం ఒప్పుకోమని చెప్పడంతోనే దామాషా ప్రకారం అని చెపుతున్నార ని యాభై శాతం సీట్లు పెంచుతామని అంటున్నార ని అన్నారు 20 సీట్లు ఉన్న కేరళ కు, 80 సీట్లు ఉన్న యూపీకి ఉన్న అంతరం ప్రస్తుతం 60 సీట్లు మాత్రమే.. కాని యాభై శాతం పెంచితే 90 సీట్లకు గ్యాప్ పెరుగుతుంది.. అంతరం బాగా పెరుగుతుంద ని తెలంగాణకు , యూపీ కి 94 సీట్ల అంతరం పెరుగుతుంద ని దక్షణాదిలో 130 సీట్లు ఉన్నాయి.. యాభై శాతం పెరిగితే 195 అవుతాయి..413 సీట్లు ఉత్తరాదిలో ఉన్నాయి, పెంచితే 621 సీట్లు అవుతాయ ని అన్నారు దక్షణాది, ఉత్తరాద మధ్య అంతరం 412 నుంచి 620 సీట్లకు పెరుగుతుంది.. బీజేపీ హయాంలో దక్షణాది రాష్ట్రాలకు కేంద్రంలో కీలకమైన శాఖలను ఇవ్వలేద ని రాష్ట్రపతి నుంచి కీలకమైన ఏ పదవి ని దక్షణాది రాష్ట్రాలకు ఇవ్వలేద ని బలహీనుడు, బలవంతులు మధ్య చర్చలు జరగవు.. సమాన స్థాయి ఉన్న వారి మధ్య చర్చలు ఉంటాయిరాజకీయంగా ద్వితీయ శ్రేణి రాష్ట్రాలను మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయ ని అన్నారు చిన్న రాష్ట్రాలకు కూడా సమస్య ఉండబోతుంది.. ఢిల్లీ, పంజాబ్ వంటి రాష్ట్రాలు రాజకీయ మనుగడ కోల్పోతాయ ని దక్షణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు తీరని విఘాతం..అని ఏ ప్రాతిపదక న సీట్లు పెంచాలో మొదట చర్చించాలి.. యాభై శాతం పెంచాలని మోదీకి ఏ దేవుడు చెప్పారు..?రాజకీయ అవసరాల కోసం యాభై శాతం సీట్లు అంటున్నార ని దేశ మనుగడకు మంచి కాదు..ఇది రాజకీయ పార్టీలకు సంబంధించినది కాదు.. ప్రజలకు సంబంధించింద ని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు, నక్సలైట్ లాంటి సమస్యలు వివక్ష వల్ల నే వచ్చాయి.వివక్ష ను ఇంకా పెంచడానికి బీజేపీ ప్రయత్నం చేస్తోంద ని మహిళ బిల్లు ముసుగులో అడ్డు పడుతున్నారు.. తక్షణమే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలి.. ప్రస్తుతం ఉన్న లోక్ సభ, అసెంబ్లీ స్థానాల్లో మహిళా రిజర్వేషన్లు అమలు చేయాల ని డిమాండ్ చేశారు దక్షణాది రాష్ట్రాలు ఆర్థిక రాజధానులు.. ఉత్తరాధి రాష్ట్రాలు రాజకీయ రాజధానుల ని పన్నులు కట్టడం, సలామ్ చేయడానికి మేం వ్యతిరేకం.. సీట్ల పునర్విభజన పైన హైబ్రీడ్ మోడల్ ను నేను ప్రపోజ్ చేస్తున్నాన ని పెంచాలనుకుంటున్న 272 సీట్లలో 136 సీట్లు ప్రొరేటా ప్రకారం.136 సీట్లు జీఎస్ డీపీ ప్రకారం సీట్ల పునర్విభజన చేయాల ని స్థూల ఉత్పత్తిలో అత్యధికంగా భాగస్వామ్యం చేస్తున్న రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలి.. ఈశాన్య రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనాభా ప్రాతిపాదికన సీట్లు లేవ ని పేర్కొన్నారు 100 శాతం జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు జరగలేదు.. ప్రాతినిధ్యం కోసమే ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎంపీ సీట్లు ఇచ్చార ని దేశానికి దక్షణ భారతదేశం దేశానికి ఆదాయాన్ని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం.. అని మమ్మల్ని ఎలా శిక్షిస్తారు.. ?విద్యా, ఉద్యోగ అవకాశాల్లో యాభై శాతం రిజర్వేషన్లు, యాభై శాతం మెరిట్ తో చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింద ని అందుకే రిజర్వేషన్లు యాభై శాతానికి మించలేదు..సీట్ల పునర్విజభన పైన అఖిల పక్ష సమావేశంతో పాటు అన్ని సంస్థలతో సంప్రదింపులు చేయాల ని తెలిపారు పార్లమెంటులో పునర్విభజన పైన చర్చించాల ని నిపుణలతో ఒక కమిటీ ఏర్పాటు చేయాల ని అన్ని అసెంబ్లీల్లో చర్చకు పెట్టి పార్లమెంటులో ఆమోదించి నిర్ణయం తీసుకోవాలి..2028 మార్చి వరకు ఈ ప్రక్రియను పూర్తి చేయొచ్చు...హడావుడి గా చేసి దేశంలో దక్షణ, ఉత్తరాది మధ్య గ్యాప్ పెంచొద్దు అని అన్నారు

# మొక్కజొన్ననుPrice Support Scheme కింద చేర్చాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి

## గత ఖరీఫ్ లో కేంద్ర ప్రభుత్వం కొనకపోయినా...

### తెలంగాణ ప్రభుత్వం 900 కోట్లతో మొక్కజొన్న కొనుగోలు చేసింది - మంత్రి తుమ్మల

ఈ సీజన్ లో అయిన మొక్కజొన్న కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వానికి మద్ధతు ఇవ్వాల్సిందిగా కేంద్ర మంత్రికి మంత్రి తుమ్మల లేఖ.

తెలంగాణలో ప్రధాన పంట అయిన మొక్కజొన్నను ౯ూూ కింద చేర్చి, కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేసేవిధంగా చర్యలు చేపట్టాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కోరారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆయన లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలో ఖరీఫ్ మరియు రబీ సీజన్లలో మొక్కజొన్న ఒక ప్రధాన పంటగా సాగవుతున్నదని, ప్రస్తుత రబీ సీజన్లో సుమారు 11,21,494 ఎకరాల్లో మొక్కజొన్న సాగు అయిందని, అనుకూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఎకరాకు సగటు దిగుబడి 26.57 క్వింటాళ్లు ఉండగా, మొత్తం ఉత్పత్తి సుమారు 2,97,99,049 క్వింటాళ్లు (29.79 లక్షల మెట్రిక్ టన్నులు)గా అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. మార్చి మూడో వారంనుంచి మార్కెట్ యార్డులకు మొక్కజొన్న భారీగా రావడం ప్రారంభమైందని, ప్రస్తుతం క్వింటాల్‌కు సగటు ధర రూ.1,759 మాత్రమే ఉండగా, కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర (మీూా) రూ.2,400తో పోలిస్తే రూ.641 తక్కువగా ఉందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. అందుకోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 92 కొనుగోలు సెంటర్లు ప్రారంభించి, రైతులు నష్ట పోకుండా కొనుగోళ్లు చేస్తున్నట్లు, ఇప్పటివరకు 65,000 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసినట్లు తెలిపారు. గత ఖరీఫ్ సీజన్లో కూడా ఇలాంటి పరిస్థితులు నెలకొన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వమే ముందుకు వచ్చి 3.76 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను మీూాకు కొనుగోలు చేసి, సుమారు రూ.902.80 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి గుర్తుచేశారు.అయితే ఈసారి ఉత్పత్తి మరింత ఎక్కువగా ఉండటం, మార్కెట్ లో అనిశ్చితి పరిస్థితుల వలన ధరలు ఇంకా పడిపోతున్నాయని, రైతులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి చెప్పారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకుని మొక్కజొన్నను ౯ూూ కింద చేర్చి, కేంద్ర నోడల్ ఏజెన్సీల ద్వారా కొనుగోలు చేపట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని గత ఖరీఫ్ సీజన్లో కూడా కేంద్రాన్ని కోరినట్లు గుర్తుచేశారు.మొత్తం ఉత్పత్తిలో సుమారు 50 శాతం మేరకు, అంటే 14.89 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసి రాష్ట్రానికి సహకారం అందించాలని కోరారు. దీనికి సుమారు రూ.4,000 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మొత్తం భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒంటరిగా భరించాల్సి వస్తుందని అన్నారు.అందువల్ల రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మీూా అమలు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని, మొక్కజొన్న పంటను ధర మద్ధతు పథకం (౯ూూ) కింద చేర్చి 14,89,952 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసేందుకు రాష్ట్రానికి సహకారం అందించాలని కేంద్ర మంత్రిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.

## స్మశాన వాటికలో దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయి

### ప్రెస్ మీట్ ఏ తెలంగాణ భవన్ .

### ...బీ ఆర్ ఎస్ నేత గట్టు రాంచందర్ రావు




మంత్రి పొంగులేటి బీ ఆర్ ఎస్ లో ఉన్నపుడు గంటల తరబడి కేసీఆర్ ,కే టీ ఆర్ నివాసాల వద్ద వేచి ఉండేవార ని అన్నారు ..స్మశాన వాటికలో దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయి పొంగులేటి కేసీఆర్ ,కే టీ ఆర్ ,హరీష్ రావు లపై మాట్లాడిన మాటలు ...అసలైన శకుని పొంగులేటి ..పాలేరు లో తుమ్మల ను వెన్నుపోటు పొడిచి ఓడించింది పొంగులేటి కాదా ?...పార్టీ లో ఉండి పార్టీ వ్యక్తిని ఓడించిన నీవు శకుని వి కాదా ?..రాఘవ కన్స్ట్రక్షన్ నీది కాదంటూనే బీ ఆర్ ఎస్ కు రాఘవ తరపున చందా ఎలా ఇస్తావ్ ?...ఖమ్మం జిల్లా వారందరికీ పొంగులేటి చరిత్ర తెలుసు ..ఖమ్మం జిల్లా పేరు చెడగొడుతున్నాడు ..కల్లూరు లో డొక్కు స్కూటర్ మీద తిరిగే పొంగులేటి ఇన్ని కోట్లు ఎలా వచ్చాయో ముందు చెప్పాల అని తెలిపారు ..ఇంటికో గడియారం ఇచ్చి ఓట్లు కొల్లగొట్టారు ..ఇపుడు కోట్లు కొల్లగొడుతున్నార ని ..పొంగులేటి మీద ఈడీ కేసు ఏమైంది ..కొడుకు వాచ్ స్మగ్లింగ్ కేసు ఏమైంది ..కోట్ల రూపాయలు ఉంటే ఏమైనా చేసుకోవచ్చా ?...భూ దోపిడీ పై మా నేత హరీష్ రావు ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల ని డిమాండ్ చేశారు ధరణి పోర్టల్ పేరు భూ భారతి గా మార్చరే తప్ప కొత్తగా ఏం సాధించావ్ పొంగులేటి ...పొంగులేటి కేసీఆర్ కాళ్ళ మీద పడ్డాడు ..నేనే ప్రత్యక్ష సాక్షిని ..ప్రభుత్వం మారితే మొదట జైలుకు పోయేది రేవంత్ ..తర్వాత పొంగులేటి యే ...ఆర్థిక ఆరాచకవాదులుగా మారి రేవంత్ ,పొంగులేటి రాష్ట్రాన్ని దోచుకుంటున్నార ని ..కూల్చుడు ,కాల్చుడు ప్రభుత్వ విధానమైంది ..న్యాయమూర్తులు తమ కుటుంబసభ్యులు ,తెలిసిన వాళ్ళ కేసులను వేరే బెంచ్ లకు బదిలీ చేస్తార ని ..రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన పొంగులేటి రెవెన్యూ మంత్రిగా ఎలా ఉంటారు .తక్షణమే రాజీనామా చేయాలని ..హౌజింగ్ మంత్రిగా కూడా పొంగులేటి విఫలం అయ్యార ని విమర్శించారు ..అసెంబ్లీ సాక్షిగా పొంగులేటి ఇందిరమ్మ ఇండ్ల పై అబద్దాలు మాట్లాడారు ...పొంగులేటి తన అహంకారాన్ని తగ్గించుకుని మాట్లాడితే ఆయనకే మంచిది ..హైడ్రా పేదల పాలిట దయ్యం లా మారింద ని ....పొంగులేటి పాత్ర ఉన్న భూముల వైపు హైడ్రా ఎందుకు చూడటం లేదు .....కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్ .....పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ బీ ఆర్ ఎస్ పై మా వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం అని ..మహేష్ గౌడ్ కళ్ళు నెత్తికెక్కినట్టు మాట్లాడుతున్నాడ ని ..ఒక్క సారి కాంగ్రెస్ గెలిచినంత మాత్రాన బీ ఆర్ ఎస్ పని అయిపోతుందా ?..ఎన్నో సార్లు బీ ఆర్ ఎస్ గెలిచిందనే విషయం మహేష్ గౌడ్ తెలుసుకోవాల ని ...రాహుల్ గాంధీ ఎన్నో రాష్ట్రాల్లో కాంగ్రెస్ ను గెలిపించలేక పోయారు ..ఆయన పని అయిపోయినట్టేనని మహేష్ గౌడ్ ఒప్పుకుంటారా ?...బీ ఆర్ ఎస్ పని అయిపోయిందని మహేష్ గౌడ్ కు నమ్మకముంటే అసెంబ్లీ ని రద్దు చేసి ఎన్నికలకు సిద్ధం కావాలని రేవంత్ కు చెప్పాలి ..జీవన్ రెడ్డి బయటకు రావడం తో కాంగ్రెస్ పతనం ప్రారంభమైంద న్నారు ..పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం పై చేసిన వ్యాఖ్యల గురించి మహేష్ గౌడ్ ముందుగా మాట్లాడాలి ..అందరూ వాస్తవాలను ఇపుడిపుడే గ్రహిస్తున్నార ని ..దానం నాగేందర్ లాంటి వారు కూడా జీవన్ రెడ్డి పార్టీ మారడం పై స్పందించడం హాస్యాస్పదం ...దమ్ముంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి ఎన్నికలకు సిద్ధం కావాల ని ...కే టీ ఆర్ ,హరీష్ రావు లు ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు ...కేసీఆర్ మళ్ళీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు ...ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారనే విషయం మహేష్ గౌడ్ తెలుసుకుని మాట్లాడితే మంచిద ని ...సింగరేణి లో అవకతవకలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించాలని మేము ఎప్పట్నుంచో డిమాండ్ చేస్తున్నాం .మహేష్ గౌడ్ మా మీద విమర్శలు మాని ఆ విచారణ జరిపించాల ని డిమాండ్ చేశారు

## సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త , తరతరాలకు మార్గదర్శిగా నిలిచిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే...

### జయంతి వేడుకల్లోబిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడికృష్ణారెడ్డి.

భారతదేశ అగ్రశ్రేణి సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త , తరతరాలకు మార్గదర్శిగా నిలిచిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు.బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో, కరీంనగర్ లోని కోతిరంపుర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద వారి పూల మాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సామాజిక ఆసమానతలు తొలగించి, దీన జనుల జీవితాలలో వెలిగి నింపిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని తెలిపారు. ముఖ్యంగా కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు, స్త్రీలు చదువుకోవాల్సిందేనని పట్టు పట్టి ప్రత్యేక స్కూల్ ఏర్పాటుచేసిన గొప్ప నేత మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. బడుగు బలహీన పీడిత వర్గాలకు ఎల్లప్పుడూ అండగా నిలిచి చరిత్రలో నిలిచిపోయిన పోరాటయోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు, ప్రధానంగా మహాత్మా జ్యోతిరామహాత్మా భౌతికంగా ప్రపంచాన్ని వదిలి 136 ఏళ్లయినా బడుగుల మేలు కోసం పూలే పడిన ఆరాటం ఇప్పటికీ స్ఫూర్తిని పంచుతుందన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్తే కాదు నైతిక స్థైర్యం, నిరంతర సత్యాన్వేషణ, సామాజిక శ్రేయస్సు పట్ల అచంచలమైన అంకితభావానికి ఆయన జీవితం నిలువుటద్దంలా నిలుస్తుందన్నారు . దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆ మహనీయుడి జయంతి సందర్భంగా పూలే సేవలను దేశం స్మరించుకుంటుందన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా బిజెపి జిల్లా శాఖ పక్షాన మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. పూలే అడుగుజాడల్లో , ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందు కొనసాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కోలగానీ శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ సునీల్ రావు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ,మాడ వెంకట్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం , ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు దులం కళ్యాణ్ కార్పొరేటర్ లు బోయినపల్లి ప్రవీణ్ రావు ,ఎన్నాశీ ప్రకాష్ ,బండ రమణ రెడ్డి, మాసం గణేష్ , ఏపీపీ చంద్ర , .సొగాని కొమురయ్య, కర్రె అనిల్ ,చొప్పరి జయశ్రీ ,దేశి శిల్పా, తాటి ప్రభావతి, పెద్దపల్లి శ్రీలేఖ, నాంపల్లి శ్రీనివాస్, పొన్నం మొండయ్యా, జోన్ కన్వీనర్ లు తణుకు సాయికృష్ణా, జాడి బాల్ రెడ్డి ,పాదం శివరాజ్ ,అవుదుర్తి శ్రీనివాస్ , ఆకుల రాజేందర్, గుజ్జ శ్రీనివాస్, అడి చేర్ల రాజు, పెద్దపల్లి జితేందర్ ,గుంజేటి శివ కుమార్, వెంకట రమణ, బల్బీర్ సింగ్ ,కచ్చా కాయల రాజు తదితరులు పాల్గొన్నారు.

## 35 వేల 310 స్మార్ట్ ఫోన్ల కొనుగోలులో అవినీతి జరిగింది

### ప్రెస్ మీట్ ఏ తెలంగాణ భవన్

### ...బీ ఆర్ ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్....




స్మార్ట్ ఫోన్ల కుంభకోణంలో కేసీఆర్ గారికి ఎటువంటి సంబంధం ఉందని మంత్రి సీతక్క లీగల్ నోటీసులు పంపించారో సమాధానం చెప్పాల ని మంత్రి సీతక్క అంటే బిఆర్ఎస్ పార్టీకి గౌరవం ఉంద ని 35 వేల 310 స్మార్ట్ ఫోన్ల కొనుగోలులో అవినీతి జరిగిందని మేము గత కొన్ని రోజులుగా తెలియజేస్తున్నామ ని అంగన్వాడి వర్కర్స్ కు స్మార్ట్ ఫోన్లు ఇస్తున్నామని పెద్ద పెద్ద ప్రకటనలు ఇస్తూ, తక్కువ ధరకు మొబైల్ కొనుగోలు చేసి ఇచ్చార ని అన్నారు స్మార్ట్ ఫోన్ల కొనుగోలు టెండర్ 54 కోట్లకు పిలిచార ని 35 వేల 310 స్మార్ట్ ఫోన్లకు 24 కోట్లు మాత్రమే ఖర్చు చేశార ని మిగిలిన 30 కోట్లు ఎక్కడికి పోయాయో సమాధానం చెప్పాలని అడిగాము.అడిగిన దానికి సమాధానం చెప్పకుండా సీతక్క చెప్పుతో కొడతాం అని అంటుంద ని తెలిపారు మెమరీ ధరలు పెరగడంతో కాంట్రాక్ట్ నుంచి సామ్ సంగ్ మొబైల్ సంస్థ ఎగ్జిట్ అయిందని అంటున్నార ని మాకు సంస్కారం ఉంది మా నాయకుడు కేసీఆర్ సంస్కారం నేర్పించార ని మేము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా , కేసీఆర్ గారు క్షమాపణ చెప్పాలని కేసీఆర్ కు సీతక్క లేఖ రాసింద ని మేము తప్పుడు ఆరోపణలు చేస్తే జదీ× విచారణ చెయ్యండి అని లేఖ రాయొచ్చు కదా.సల్మాన్ ఖాన్ పక్కన, మిస్ వరల్డ్ పోగ్రామ్ దగ్గర ఉండి చూసుకున్న వ్యక్తి ఈ కాంట్రాక్ట్ వేరే వాళ్ళకి ఇప్పించాడని మాకు అనుమానం ఉంద ని మా నాయకుల పై కేసులు పెట్టి విచారణకు పిలిస్తే విచారణకు హాజరు అయ్యారు కదా... సీతక్క అని మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సోషల్ మీడియాలో అంగన్వాడి వర్కర్స్ కు 5స్త్ర మొబైల్ ఫోన్లు ఇస్తున్నామని పోస్ట్ చేశారు, దీనికి ఏం సమాధానం చెప్తార ని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి సైతం తన సోషల్ మీడియాలో అంగన్వాడి వర్కర్స్ కు 5 స్మార్ట్ ఫోన్లు ఇస్తున్నామని పోస్ట్ చేశార ని 4స్త్ర ఫోన్లు ఇస్తూ, 5స్త్ర ఫోన్లు ఇస్తున్నామని చెప్పుకుంటున్న వారిని ఏ చెప్పుతో కొట్టాలో సీతక్క సమాధానం చెప్పాల ని డిమాండ్ చేశారు సీతక్క చెప్పుతో కొడితే పడుతాం , ప్రజలకు వాస్తవాలు చెప్పాలి కదా.అంగన్వాడి వర్కర్స్ కోసం ఇచ్చే స్మార్ట్ ఫోన్ల కాంట్రాక్ట్ నాకు సంబంధమే లేదని సీతక్క మాట్లాడి, ఇప్పుడు చెప్పుతో కొడుతా అని అనడం ఏంటి.కేంద్ర ప్రభుత్వ నిధులు ఉన్నాయి కాబట్టి అందుకే మేము జదీ× విచారణకు డిమాండ్ చేస్తున్నామ ని అన్నారు డొక్కు ఫోన్లు పట్టుకొని ఇంటింటికి పోతే అనేక సమస్యలు అంగన్వాడి వర్కర్స్ కు ఇబ్బందులు పడుతారు.ఈ ప్రభుత్వం కుంభకోణాల ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేస్తే మాకు నమ్మకం ఉండద ని అన్నారు తెలంగాణ భవన్........ ...బీ ఆర్ ఎస్ సోషల్ మీడియా కన్వినర్ సతీష్ రెడ్డి.....స్మార్ట్ ఫోన్ల కొనుగోలు విషయం పై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే నిజాలు చెప్పకుండా మమ్మల్ని చెప్పుతో కొడతాం అని మాట్లాడిన సీతక్క వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము.హైదరాబాద్ , ములుగు ఎక్కడికైనా వెళ్దాం అంగన్వాడీలకు ఇచ్చినటువంటి స్మార్ట్ ఫోన్ ఎంత ధర ఉందో తెలుస్తుంద ని అన్నారు 50 కోట్ల టెండర్ పిలిచి 11 వేలు మాత్రమే ఉండే 4స్త్ర ఫోన్ ను కొనుగోలు చేశారు.పక్క రాష్ట్రాల్లో 5స్త్ర ఫోన్లు ఇస్తుంటే, తెలంగాణ రాష్ట్రంలో 4స్త్ర ఫోన్ ఎందుకు ఇచ్చారో సమాధానం చెప్పాల ని అన్నారు కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని మాపై ఆరోపణ చేశార ని కాళేశ్వరం ప్రాజెక్టుతో ఇప్పటికీ వేల ఎకరాల పంటలు పండుతున్నాయ ని ధన దాహంతో ములుగులో నలుగురిని పొట్టన పెట్టుకున్న విషయం మర్చిపోయావా సీతక్క అని అన్నారు మేడారం జాతర టెండర్ కోసం ఇద్దరు మంత్రులు కొట్టుకుంది నిజం కాదా.అని 6 యేండ్ల బాలుడిని జీవితాంతం అంగ అంగవైకల్యం వచ్చేలా చేసింది మీరు కాదా ములుగులోములుగు గ్రామ పంచాయతీలో జీతాలు సరిగ్గా ఇవ్వలేకపోవడం అందులో పనిచేసే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు , ఇది వాస్తవం కాదా.అని ఇవ్వన్ని జరుగుతుంటే మీపై ఎన్ని కేసులు పెట్టొచ్చు. ఎన్ని నోటీసులు ఇవ్వాలో సీతక్క సమాధానం చెప్పాలి.స్మార్ట్ ఫోన్ల కుంభకోణంలో విచారణ చేసి నిజాయితీ నిరూపించుకోండ ని తెలిపారు ...బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి..కాంగ్రెస్ పాలకులు మాట మాట మాట్లాడితే మాది ప్రజా పాలన అని మాట్లాడుతున్నార ని అన్నారు తక్కువ ధరకు మార్కెట్ లో ఫోన్ దొరుకుతుంటే , ఎక్కువ ధరకు ఎందుకు కొన్నారు అని మేము ప్రశ్నించామ ని అన్నారు అంగన్వాడి వర్కర్స్ స్మార్ట్ ఫోన్ల కొనుగోల్లో విచారణ చేసి నిజాయితీ నిరూపించుకుంటే మంచిదే కదా.స్మార్ట్ ఫోన్ల కొనుగోల్లో నిజాయితీ నిరూపించకుండా , చెప్పుతో కొడతాం అని సీతక్క అంటున్నార ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్రమ మైనింగ్ పై జదీ జ×ణ విచారణ చేయిస్తాం అన్నప్పుడు, స్మార్ట్ ఫోన్ల కొనుగోలు పై ఎందుకు విచారణ చేయిస్తాం అనడం లేద ని కాంగ్రెస్, బిజెపి రెండు ములాఖాత్ అయి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాయి.సీతక్కకు నిజాయితీ ఉంటే స్మార్ట్ ఫోన్ల కొనుగోలు విషయంలో జదీ× విచారణకు డిమాండ్ చెయ్యాల ని అన్నారు

# ప్రతి ఒక్కరు రహదారి భద్రత నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,
- మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,





వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అరవై అలైవ్ కార్యక్రమానికి మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు, మంచిర్యాల ఏ సి పి ప్రకాష్, జిల్లా రవాణా అధికారి, హాజీపూర్ మండల తహసిల్దార్ పుష్పలత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను పాటించాలని, ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడపాలని, రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ప్రభుత్వం సురక్షితమైన ప్రయాణం కొరకు రహదారులు నిర్మించిందని, ఈ క్రమంలో రహదారులపై కేజ్ వీల్స్ నడపకూడదని, నిబంధనలు ఉల్లంఘించి రహదారులకు దెబ్బతినేలా వాహనాలు నడిపినట్లైతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, వాహనదారులు మద్యం సేవించి, మొబైల్ వినియోగిస్తూ వాహనాలు నడపకూడదని తెలిపారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారులపై పరిమిత వేగాన్ని పాటించాలని, రవాణా వాహనాలు పరిమిత లోడ్ రవాణా చేయాలని తెలిపారు. పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యలై వాహనాలను నిబంధనలకు లోబడి జాగ్రత్తగా నడపాలని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, అనుభవానికి ప్రమాదానికి సంబంధం లేదని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా, సక్రమంగా హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు, కారులో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను రవాణా చేయకూడదని, వాహనాలు నడిపే సమయంలో ఎట్టి పరిస్థితులలో మొబైల్ వినియోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడపకూడదని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మనం పాటించే చిన్న చిన్న విషయాలే మన ప్రాణాలను కాపాడతాయని తెలిపారు. గ్రామ సభలలో రహదారి భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామంలో వాహనాల వేగాన్ని నియంత్రించేలా ప్రమాద ప్రాంతాలను గుర్తించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలలోని అంతర్గత రహదారులపై వాహనదారులకు ఇబ్బందులు లేకుండా పారిశుధ్య నిర్వహణలో భాగంగా రహదారులను శుభ్రంగా ఉంచేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరించాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,






ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కన్నెపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గం సంతోష్ తమ కుటుంబానికి తాతల నుండి వస్తున్న భూమిని కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఈ విషయమై విచారించి అట్టి పట్టాను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం పోతపల్లి (అంకతపల్లి) గ్రామానికి చెందిన ఆపు నూరి రాయలింగు తనకు గ్రామ శివారులో గల భూమి రికార్డులలో పొరపాటు నమోదయిందని, సవరించి పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాజీపేట మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన మెండ్రపు లక్ష్మి తన భర్తకు చెందిన భూమిని ఆయన మరణించిన తర్వాత తన భర్త తమ్ముడు అక్రమంగా పట్టా చేసుకొని ప్రభుత్వ లబ్ధి పొందుతున్నారని, ఈ విషయమై విచారించి తనకు రావలసిన వాటాను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మాజీ కో ఆప్షన్ సభ్యుడు అన్వర్ ఖాన్ తన దరఖాస్తులో బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ స్థలం కబ్జా విషయంలో హైకోర్టు డిస్పోస్ ఆర్డర్ అమలు పరచాలని కోరారు. చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన అయిత రామ్ రెడ్డి పత్తి సాగు చేసుకుంటున్న తనకు చెందిన భూమి నూతన రికార్డు పుస్తకంలో నమోదు కాలేదని, నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ మండల కేంద్రానికి చెందిన పిల్లల మర్రి సంధ్య తాను వికలాంగురాలు, వితంతువును అని తనకు ఇల్లు నిర్మించుకునేందుకు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమరి మండలం అందుగులపేట గ్రామానికి చెందిన చాట్ల సుగుణ తనకు వంశపారంపర్యంగా వస్తున్న భూమిలో సంవత్సరం క్రితం ఇల్లు నిర్మించుకున్నానని, ఈ ఇంటికి నెంబర్, ఎన్.ఓ.సి. ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం ఊరు మందమర్రి గ్రామానికి చెందిన పల్లె మల్లేష్ ఉట్నూర్ ట్రైబల్ కోర్టులో కేసు కొనసాగుతున్న భూమికి సంబంధించి జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 60 దరఖాస్తులు అందాయని, అందిన ప్రతి దరఖాస్తుల క్షేత్రస్థాయిలో పరిశీలించి సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి,

- జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి,





జన గణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళీ కేరి, మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11వ తేదీ నుండి నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరు కాగా, వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జన గణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని తెలిపారు. మంచి ర్యాల జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల సమన్వయంతో ఇండ్ల గణన ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు నియమించబడిన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు త్వరలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం సమరభేరి సభలో ఎంపీ రేణుకా చౌదరిని కలిసిన బట్టా విజయ్ గాంధీ.

- ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలనే డిమాండ్‌కు మద్దతు.

ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం వేదికగా నిర్వహించిన సమరభేరి సభ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిని బూర్గంపహాడ్ మండల మాజీ జడ్పీటీసీ, పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టా విజయ్ గాంధీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బట్టా విజయ్ గాంధీ, ఐదు గ్రామాల ప్రజల సమస్యలను రేణుకా చౌదరి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. గ్రామాల పునర్విలీనంపై కాంగ్రెస్ పార్టీ తరఫున పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. సభలో పాల్గొన్న పలువురు నాయకులు, కార్యకర్తలు ఈ డిమాండ్‌పై తమ మద్దతును వ్యక్తం చేస్తూ, త్వరలోనే ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. భద్రాచలం ప్రాంత ప్రజల భావోద్వేగాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాల్సిన



అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.

# ఇంటర్ ప్రదమ ఫలితాలలో మండల టాపర్ గా శివాని..

ఇంటర్మీడియట్ ప్రథమ పరీక్షా ఫలితాలలో మండల కేంద్రానికి చెందిన నకిరేకంటి శివాని మండల టాపర్ గా నిలిచారు,మొదటి సంవత్సరం ఎంపిసిలో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించారు,శివాని గత సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో 550 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచారు,ప్రస్తుతం శివాని నల్లగొండ గౌతమి జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతున్నారు,మంచి ఫలితం సాధించినందుకు గాను ఆమెను కాలేజీ యాజమాన్యంతో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు,గ్రామస్తులు అభినందించారు.



# ఇంటర్ ఫలితాలలో 100% ఉత్తీర్ణ సాధించిన టి టి డబ్ల్యూ ఆర్ జె సి విద్యార్థులు ప్రతిభ

మహబూబాబాద్ జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాలు వెల్లడించడం జరిగింది. టి జి టి డబ్ల్యు యు ఆర్ జె సి జి మహబూబాబాద్ కళాశాలలలో యాభై ఆరు మంది విద్యార్థినులు పరీక్షకు హాజరయ్యారు. యాభై ఆరు మంది విద్యార్థినులు పాస్ అయినారు మరియు 100% ఉత్తీర్ణత సాధించడం జరిగింది. బీపీసీ గ్రూప్లో లునవత్ కీర్తి అనే అమ్మాయి 960/1000 మార్కులు టి.అంజలి 950/1000 టాపర్ గా నిలిచారు.ఎంపీసీ గ్రూప్లో డి . భానుప్రియ అమ్మాయి 942/1000 మార్కులు సాధించడం జరిగింది. అదేవిధంగా కళాశాలలో పద్నాలుగు మంది విద్యార్థినులు తొమ్మిది వందల పై మార్కులు సాధించడం జరిగింది.
ఈ ఫలితాలపై ఆర్ సి ఓ రత్నకుమారి,కాలేజ్ ప్రిన్సిపల్ ఎస్. నాగేంద్రమ్మ విద్యార్థులను, మరియు కళాశాల సిబ్బందిని అభినందించారు.




# భారత రాజ్యాంగ ఫలాలను పరిరక్షించుకోవాలి




మహబూబాబాద్ జిల్లా లో
స్వతంత్ర భారతావనికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో ఎందరో పెద్దలు అందించిన రాజ్యాంగ ఫలాలను రక్షించుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ న్యాయ సహాయన్యాయవాది పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం సంస్థ ఆధ్వర్యంలో మహబూబాబాద్ బాలల సంరక్షణాలయంలో రాజ్యాంగ హక్కులు మరియు విధులపై అవగాహన కల్పించారు. భారతదేశంలో తయారయ్యే ప్రతి చట్టము రాజ్యాంగానికి అనుగుణంగా ఉండవలసిందేనని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి రాజ్ కృష్ణ తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ హక్కుల కోసం పోరాడటం తో పాటు తమ విధులను కూడా సక్రమంగా నిర్వహించాలని అన్నారు. సంక్షేమ రాజ్యమైన భారత దేశంలో సాంఘిక ఆర్థిక ఇతర వివక్షతలకు గురి అయిన వారికి న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. ఉచిత న్యాయ సహాయానికై టోల్ ఫ్రీ నెంబర్ 15100 ను వినియోగించుకోవచ్చు అన్నారు. కార్యక్రమం లో శరణాలయ ఇన్చార్జ్ లోకేష్ పాల్గొన్నారు.

# వినాయక నగర్‌లో డ్రైనేజీ సమస్యపై పరిశీలన





మైనంపల్లి హనుమంత రావు వారి ఆదేశాల మేరకు వినాయక నగర్ డివిజన్‌లోని పూజా జ్యువెలరీ పక్క వీధిలో ఉన్న డ్రైనేజీ పైప్‌లైన్ సమస్యపై ఈరోజు ఉదయం స్థానిక నాయకులు పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు పాల్గొని సమస్యను సమగ్రంగా పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులందరికీ 185 డివిజన్ అధ్యక్షులు పిట్టల నాగరాజు ధన్యవాదాలు తెలిపారు. సమాజ అభివృద్ధి కోసం అందరి సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో వినాయక నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి ప్రతి ఆదివారం జ్ఞానపురం పూల మాల వేయడం జరుగుతుంది

తార్నాక చింతల్ బస్తులు గల భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి ప్రతి ఆదివారం జ్ఞానపురం పూల మాల వేయడం జరుగుతుంది ఇది 249వారం బస్తీ పెద్దలు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ కన్న కలలు నిజం చేయాలని యొక్క కార్యక్రమాన్ని యువత ముందుకు వచ్చిన ప్రతి వాడలో గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ గారి గురించి చెప్పాలని యువత చదువుకొని ముసాగాలని భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూగ ముందుకు సాగాలని ఆర్థికంగా విద్యాపరంగా రాజకీయపరంగా ముందుకు రావాలని కోరడం జరిగింది దేశంలో రాష్ట్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విమర్రించుకోవాలని ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు కరుణ
ఎం రాజయ్య టి లక్ష్మణ్ ఎండి అప్సర్ బై నర్సింగ్ రావు గూడ నర్సింగరావు





# రాజస్థాన్‌కు షాక్ ఇచ్చిన సన్‌రైజర్స్

హైదరాబాద్: ఐపీఎల్ 2026లో వరుస విజయాలతో దూసుకుపోతున్న రాజస్థాన్ రాయల్స్‌కు సన్‌రైజర్స్ షాక్ ఇచ్చింది. సోమవారం ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్‌ను 57 పరుగుల తేడాతో మట్టికరిపించి ఓటమి రుచి చూపించింది. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 216 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో రాజస్థాన్ 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది. డొనావన్ ఫెరీరా (69; 44 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు), రవీంద్ర జడేజా (45; 32 బంతుల్లో 5 ఫోర్లు) పోరాడారు.ప్రఫుల్ హింగే (4/34), సకీబ్ హుస్సేన్ (4/24) చెరో నాలుగు వికెట్లు పడగొట్టి రాజస్థాన్ పతనాన్ని శాసించారు. ఎషాన్ మలింగకు రెండు వికెట్లు దక్కాయి.


## 9 పరుగులకే 5 వికెట్లు

లక్ష్యఛేదనలో రాజస్థాన్‌కు ఆరంభంలోనే వరుస షాక్‌లు తగిలాయి. ఈ మ్యాచ్‌తోనే ఐపీఎల్ అరంగేట్రం చేసిన ప్రఫుల్ హింగే ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే మూడు వికెట్లు పడగొట్టి ఆర్ఆర్‌ను కోలుకోలేని దెబ్బతీశాడు. అతడి ధాటికి వైభవ్ సూర్యవంశీ, ధ్రువ్ జురెల్, ప్రిటోరియస్ ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరుకున్నారు. సాకీబ్ హుస్సేన్ వేసిన రెండో ఓవర్లో యశస్వి జైస్వాల్ (1)కూడా వెనుదిరిగాడు. మళ్లీ బంతి అందుకున్న ప్రఫుల్.. రియాన్ పరాగ్ (4)ని ఔట్ చేయడంతో రాజస్థాన్ 9 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. దీంతో ఆ జట్టు 50 పరుగులలోపే కుప్పకూలుతుందా? అనే అనుమానం కలిగింది. ఈ దశలో ఫెరీరా, జడేజా నిలకడగా బౌండరీలు బాది ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. ఈ జోడీ ఆరో వికెట్‌కు 72 బంతుల్లో 118 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. కానీ, స్వల్ప వ్యవధిలో వీరిద్దరూ పెవిలియన్ చేరడంతో రాజస్థాన్ ఆశలు ఆవిరయ్యాయి.

తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ ఆరంభంలో అభిషేక్ శర్మ (0) వికెట్‌ను కోల్పోనప్పటికీ భారీ స్కోరు చేసింది. కెప్టెన్ ఇషాన్ కిషన్ (91; 44 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లు) ఆకట్టుకున్నాడు. క్లాసెన్ (40; 26 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు) రాణించాడు. నితీశ్‌కుమార్ (28; 13 బంతుల్లో 4 సిక్స్‌లు) మెరిశాడు. హెడ్ (18) పరుగులు చేశాడు. ఆర్ఆర్ బౌలర్లలో ఆర్చర్ రెండు వికెట్లు, సందీప్ శర్మ, రియాన్ పరాగ్, తుషార్ దేశ్‌పాండే చెరో వికెట్ తీశారు.

# అరెరే.. బూమ్.. బూమ్.. బుమ్రాకు ఏమైంది?

అతడి పేరు చెబితే బ్యాటర్లకు హడల్..
అతడు బంతి విసిరితే వికెట్లు ఢమాల్..
అతడి యార్కర్ ఆడటం అతిపెద్ద సవాల్
అతడు బౌన్సర్ వేస్తే.. ప్రత్యర్థుల దగ్గర నో ఆన్సర్..
మీకు ఈ పాటికే అర్థమై ఉంటుంది..
ఇదంతా బూమ్ బూమ్ బుమ్రా గురించి అని..
కానీ ప్రస్తుత ఐపీఎల్ సీజన్లో మాత్రం..
అతడు ఇప్పటి వరకు వికెట్ల ఖాతా తెరవలేదు..



టీమ్ఇండియా 'పేసు'గుర్రం జస్‌ప్రీత్ బుమ్రా .. ఎంతోకాలంగా ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సీజన్‌లో మాత్రం ఇప్పటి వరకు అతడు ఒక్కటంటే ఒక్క వికెట్ సైతం తీసుకోలేదు. పైగా పరుగులు ధారాళంగా ఇచ్చేస్తున్నాడు. ముంబయి ఇండియన్స్ ఇప్పటి వరకు నాలుగు మ్యాచులు ఆడింది. బుమ్రా ఐపీఎల్‌లో గత అయిదు ఇన్నింగ్స్‌లుగా వికెట్ తీసుకోలేదు. గత సీజన్‌లో అహ్మదాబాద్ వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా 40 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ సీజన్‌లో వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన పోరులో 35, అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా దిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 21, గువాహటిలో రాజస్థాన్ రాయల్స్ వేదికగా జరిగిన పోరులో (3 ఓవర్లు) 32, వాంఖడేలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో 35 పరుగులు ఇచ్చుకున్నాడు. ఇలా మొత్తంగా బుమ్రా గత అయిదు ఇన్నింగ్స్‌ల్లో 19 ఓవర్లు బౌలింగ్ వేసి.. ఒక్క వికెట్ కూడా తీయకుండా 163 పరుగులు సమర్పించుకొన్నాడు.

## బుల్లోడు సైతం బాదేశాడు..

బుమ్రా బౌలింగ్‌లో పరుగుల సంగతి తర్వాత.. వికెట్ కాపాడుకోవడమే బ్యాటర్లకు గగనం! కానీ రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ.. బుమ్రా బౌలింగ్‌ను ఉతికి ఆరేశాడు. ఒకే ఓవర్లో ఏకంగా రెండు సిక్స్‌లు బాదాడు. దీంతో తమకు సైతం మరింత ధైర్యం వచ్చిందని జైస్వాల్ అన్నాడు.

## ఆర్సీబీతో జరిగిన మ్యాచులోనూ..

తాజాగా ఆదివారం ఆర్సీబీతో జరిగిన మ్యాచులోనూ బుమ్రా తేలిపోయాడు. బెంగళూరు జట్టు ఈ మ్యాచ్‌లో నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 4 వికెట్లు కోల్పోయి 240 పరుగుల భారీ స్కోర్ చేసింది. బుమ్రా తన మార్క్ చూపించలేకపోయాడు. ప్రత్యర్థి జట్టుకు కళ్లెం వేయలేకపోయాడు. అయితే ఓవరాల్‌గా ఇతర ముంబయి బౌలర్లకన్నా.. బుమ్రానే తక్కువ పరుగులు సమర్పించుకున్నాడు.


ఆర్సీబీ దంచేసింది.. మెరిసిన సాల్ట్, పాటీదార్.. ముంబయిపై విజయం


వికెట్ల కోసం చూడకుండా..

తన అమ్ముల పొదిలోని ప్రధాన అస్త్రమైన యార్కర్లను అతడు సరిగా ఉపయోగించడం లేదని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అతడు వికెట్లు పడగొట్టాలనే ఒత్తిడిలో ఎక్కువ పరుగులు సమర్పించుకుంటున్నాడని విశ్లేషిస్తున్నారు. అతడు వికెట్ల కోసం కాకుండా.. ప్రత్యర్థి బ్యాటర్లను పరుగులు చేయకుండా బంతులు సంధించడంపై దృష్టి సారించాలని సూచిస్తున్నారు.
అయితే బుమ్రా బౌలింగ్‌లో ప్రభావం చూపలేకపోవడం, వికెట్లు తీయలేకపోవడం ముంబయి విజయావకాశాలను దెబ్బతీస్తోందని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ అశ్విన్ సైతం అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్‌లో ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఇక నుంచైనా బుమ్రా పుంజుకోవాలని, ఎప్పటిలానే ప్రత్యర్థులను హడలెత్తించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# రాబోయే మ్యాచుల్లో ఏం చేస్తామంటే..: హార్దిక్ పాండ్య

ఐపీఎల్ 2026లో భాగంగా ఆదివారం వాంఖడే స్టేడియం వేదికగా ఆర్సీబీతో (=జదీ) జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ 18 పరుగుల తేడాతో ఓటమి పాలైన విషయం తెలిసిందే. దీనిపై ముంబయి కెప్టెన్ హార్దిక్ పాండ్య మాట్లాడాడు. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో తమ జట్టు పుంజుకోవాల్సిన అవసరం ఉందన్నాడు. అలాగే జట్టు కూర్పు గురించి ప్రస్తావించాడు.
"మేం త్వరత్వరగా వికెట్లు కోల్పోయాం. అలాగే బౌలింగ్‌లో ఎక్కువ పరుగులు సమర్పించుకున్నాం. ఈ విషయాల్లో మేం మెరుగవ్వాల్సి ఉంది. గత రెండు, మూడు మ్యాచుల్లోనూ మేం బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఆశించిన మేరకు రాణించలేకపోయాం" అని హార్దిక్ పాండ్య వివరించాడు.
రాబోయే మ్యాచుల్లో తమ జట్టులో మార్పులు ఉండే అవకాశముందని హింట్ ఇచ్చాడు. "ప్రస్తుతం మేం చాలా ఎంపికలను విశ్లేషించాల్సి ఉంది. తర్వాత జరగబోయే మ్యాచుల్లో తప్పకుండా జట్టు కూర్పులో మార్పులు చేసే అంశాన్ని పరిశీలిస్తాం. అలాగే పవర్‌ప్లేలో మరిన్ని ఎక్కువ పరుగులు సాధించాలి. నిన్నటి మ్యాచ్‌లో రూథర్‌ఫోర్డ్ పోరాటం జట్టుకు ఎంతో ఉపయోగపడింది. అతడు టీమ్‌కు అదనపు బలం" అని పాండ్య తెలిపాడు.
ఆర్సీబీతో మ్యాచ్‌లో రూథర్‌ఫోర్డ్ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. ముఖ్యంగా సిక్స్‌లతో చెలరేగిపోయాడు. అతడు పోరాడినా ముంబయి ఇండియన్స్‌కు విజయం దక్కలేదు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ 240 పరుగులు చేసింది. ఛేదనలో ముంబయి జట్టు 222 రన్స్‌కే పరిమితమైంది.







కండలు పెంచి..కొత్త లుక్‌లో ఎన్టీఆర్

# డ్రాగన్ కోసం ఎన్టీఆర్ కసరత్తులు

జూనియర్ ఎన్టీఆర్ , స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న డ్రాగన్‌పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ న్యూ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. తాజాగా బయటకు వచ్చిన లుక్‌లో ఎన్టీఆర్ కండలు తిరిగిన దేహంతో, బీస్ట్ మోడ్‌లో కనిపిస్తున్నారు. సన్నని నడుముతో క్లాసిక్ బ్యాక్ డబుల్ బైసెప్స్ పోజ్‌లో ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవర్‌ఫుల్ యాక్షన్ పాత్ర కోసం ఎన్టీఆర్ కఠినమైన ట్రైనింగ్, ప్రత్యేక డైట్‌ను ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది. జిమ్‌లో ప్రాక్టీస్ చేస్తున్న ఫోటోను షేర్ చేస్తూ ఇది కష్టపడి తెచ్చుకున్న కండలు..కొన్నవి కావు.. అని ఆయన రాసిన క్యాప్షన్ కూడా వైరల్ అవుతోంది. ఇటీవల ఎన్టీఆర్ లుక్‌పై కొంత అసంతృప్తి ఏర్పడిందని, దాని వలన షూటింగ్ నిలిచిపోయిందంటూ ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. అయితే దీనిపై చిత్ర నిర్మాతలు స్పష్టత ఇచ్చారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ఇది కేవలం రెగ్యులర్ షెడ్యూల్ బ్రేక్ మాత్రమేనని తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ అనుకున్న ప్రణాళిక ప్రకారమే కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే జోర్డాన్‌లో ఒక షెడ్యూల్ పూర్తయినట్లు సమాచారం. అలాగే హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ ప్రాంతంలో కూడా కీలక సన్నివేశాలు చిత్రీకరించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఎన్టీఆర్‌పై యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించారని సమాచారం. తదుపరి షెడ్యూల్ కోసం భారీ సెట్స్ నిర్మాణం జరుగుతోంది. ఈ సినిమాలో విలన్ పాత్రపై కూడా ఆసక్తికర చర్చ నడుస్తోంది. తొలుత మలయాళ నటుడు టోవినో థామస్ ఈ పాత్రలో నటిస్తారని ప్రచారం జరిగింది. కానీ డేట్స్ సమస్యల కారణంగా ఆయన ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ కీలక పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ షాహిద్ కపూర్‌ని సంప్రదించే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు ఇండస్ట్రీ టాక్ వినిపిస్తోంది. ఈ పీరియాడికల్ యాక్షన్ డ్రామాలో హీరోయిన్‌గా రుక్మిణి వసంత్ నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్‌డేట్స్ త్వరలో రానున్నాయి. జూన్ 25న విడుదల చేయాలనే ప్రణాళికలో ఉన్నట్లు సమాచారం.

# ప్రముఖ మ్యాగజైన్ కవర్ పేజీపై రామ్ చరణ్

అగ్రకథానాయకుడు రామ్ చరణ్ ప్రముఖ మ్యాగజైన్ 'ఎస్క్వైర్ ఇండియా' కవర్ పేజీపై మెరిశారు. ప్రస్తుతం 'పెద్ది' సినిమాతో బిజీగా ఉన్న చరణ్ ఫొటోను 'ఎస్క్వైర్ ఇండియా' ఏప్రిల్ ఎడిషన్‌పై ముద్రించింది. ఈ ఫొటో షూట్‌ను దుబాయ్‌లో నిర్వహించారు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా.. చరణ్ అభిమానులు దీన్ని షేర్ చేస్తూ ఫుల్ ఇంటర్వ్యూ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ మ్యాగజైన్ కవర్ పేజీపై మెరిసిన తొలి హీరోగా గతంలో ఎన్టీఆర్ నిలవగా.. రెండో హీరోగా చరణ్ రికార్డు సృష్టించారు.

ప్రస్తుతం రామ్ చరణ్ 'పెద్ది' సినిమాతో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. తాజాగా ఈ సినిమాపై నటుడు సాయికుమార్ అప్‌డేట్ ఇచ్చారు. ఓ పాట షూటింగ్ జరుగుతోందని, రామ్ చరణ్ అదరగొడుతున్నారని చెప్పారు. తాను కూడా సినిమా కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. దీంతో పెద్దిలో సాయి కుమార్ కూడా నటిస్తున్నట్లు ఖరారైంది. శరవేగంగా చిత్రీకరణ జరుగుతోన్న ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన పాటలు కోట్ల వ్యూస్‌తో ట్రెండ్ క్రియేట్ చేశాయి.




# ఆయనకేం సంబంధం లేదు: 'జన నాయగన్' లీక్‌పై ఎడిటర్స్ యూనియన్



'జన నాయగన్' మూవీ సీన్స్ లీక్‌కు కారణం ఎడిటర్ ప్రదీప్ ఇ. రాఘవ్ అంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఎడిటర్స్ యూనియన్ ఖండించింది. ఈ ఘటనతో ఆయనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టత ఇచ్చింది. "గ్రాఫిక్స్, సౌండ్ మిక్సింగ్‌ను మరింత మెరుగు పరిచేందుకు దర్శకుడు, నిర్మాతల అనుమతితోనే సినిమా కాపీని జనవరిలోనే ఓ స్టూడియోకి ప్రదీప్ పంపారు. ఒకవేళ ఆయన లీక్ చేయాలనుకుంటే ఎలాంటి వాటర్‌మార్క్ లేకుండానే చేసేవారు కదా" అని పేర్కొంది. మరోవైపు, ఈ కేసుపై దర్యాప్తు వేగవంతంగా జరుగుతోంది. సైబర్ క్రైమ్ విభాగం ఇప్పటికే ఆరుగురిని అరెస్టు చేసింది. నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ నటించిన ఈ సినిమా లీక్ కావడంపై పలు వార్తలొస్తున్నాయి. ఇందులో రాజకీయం ప్రమేయం ఉందనేది కొందరి వాదన. తమ కుటుంబ సభ్యుల్లో ఒకరు లీక్ చేయించారన్న ప్రచారాన్ని ఉద్దేశిస్తూ విలేకరులు ఇటీవల ప్రశ్నించగా తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్ స్పందించారు. ఇలాంటి వార్తలు తాను చదవలేదన్నారు. ఈ ఏడాది జనవరిలోనే విడుదల కావాల్సిన సినిమా సెన్సార్ సర్టిఫికెట్ జాప్యంతో వాయిదా పడుతూ వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కొన్ని సన్నివేశాలు ఇటీవల లీక్ కావడంతో చిత్ర బృందం సహా సినీ పరిశ్రమ ఆందోళన వ్యక్తం చేసింది.

# సమ్మర్‌లో మూడు కొత్త సినిమాలు

ఈ వేసవి వేడిలో ప్రేక్షకులకు కూల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించేందుకు టాలీవుడ్‌లో చిన్న సినిమాలు సిద్ధమవుతున్నాయి. విలేజ్ కామెడీ ఎంటర్‌టైనర్స్ నుంచి ప్రేమ కథల వరకు విభిన్న జానర్లతో థియేటర్లలో సందడి చేసేందుకు కొన్ని ఆసక్తికర చిత్రాలు ఏప్రిల్ మూడో వారంలో విడుదలకు రెడీ అయ్యాయి.

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నిర్మాతగా పరిచయం అవుతున్న తొలి చిత్రం తిమ్మరాజుపల్లి టివి. 90ల నాటి నేపథ్యంలో రూపొందిన ఈ విలేజ్ కామెడీ ఎంట్టంల్గ÷నర్ అప్పటి జీవనశైలిని, గ్రామీణ వాతావరణాన్ని గుర్తు చేసేలా ఉండబోతోంది. కొత్త ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దాదాపు కొత్త నటీనటులతో ఈ సినిమాను తెరకెక్కించారు. సాయితేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్లుగా పరిచయం అవుతుండగా, దర్శకుడు వి. మునిరాజు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. విభిన్న కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరో తిరువీర్ నటిస్తున్న తాజా చిత్రం పాపం ప్రతాప్. ఈ సినిమాలో పాయల్ రాధాకృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఓ జంట జీవితంలో కేవలం నాలుగు రోజుల్లోనే ఎదురయ్యే సమస్యల చుట్టూ కథ తిరుగుతుందని సమాచారం. దర్శకుడు ఎస్పీ దుర్గా నరేశ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో అజయ్ ఘోష్, రఘుబాబు, ప్రసాద్ బెహర వంటి నటులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా కూడా ఏప్రిల్ 17న విడుదల కానుంది. యువ హీరో నాగశౌర్య నటించిన 'బ్యాడ్ బాయ్ కార్తీక్' చిత్రం ఈ వారం ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు రామ్ దేశినా తెరకెక్కించిన ఈ యూత్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో హీరోయిన్‌గా విధి నటించింది. దాదాపు మూడు సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న ఈ సినిమా చివరికి విడుదలకు సిద్ధమైంది. ఏప్రిల్ 17న థియేటర్లలో రిలీజ్ కానుండగా, యూత్ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అంశాలతో రూపొందిన ఈ మూవీపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇదే రోజున 'తెరచాప' అనే మరో చిన్న సినిమా కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం పెద్ద సినిమాల మధ్య చిన్న సినిమాలకు అవకాశాలు తగ్గుతున్నప్పటికీ, మంచి కథ, సహజమైన నటన ఉంటే ప్రేక్షకులు ఆదరిస్తారని మేకర్స్ నమ్ముతున్నారు. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్, యూత్‌ను టా÷-గ్గ÷ట్ చేస్తూ ఈ సినిమాలు తెరకెక్కడం విశేషం. ఏప్రిల్ మూడో వారం థియేటర్లలో చిన్న సినిమాల సందడి మొదలవుతుండగా, వీటిలో ఏ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో చూడాలి.

# రణబాలి సెట్స్‌లోకి అడుగుపెట్టిన విజయ్ దేవరకొండ, రష్మిక

'రణబాలి' చిత్రంతో జంటగా ప్రేక్షకుల్ని అలరించనున్నారు విజయ్ దేవరకొండ - రష్మిక. వీళ్లిద్దరూ కలిసి నటిస్తున్న ఈ సినిమాని రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా కోసం విజయ్ - రష్మిక తిరిగి సెట్‌లోకి అడుగు పెట్టారు. ఈ ఇద్దరూ వైవాహిక బంధంలోకి అడుగు పెట్టాక కలిసి సెట్‌లోకి రావడం ఇదే తొలిసారి కావడంతో చిత్ర బృందం వారికి స్వాగతం పలికి.. కేక్ కట్ చేయించింది. 1854 - 1978 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని ముస్తాబు చేస్తున్నారు. విజయ్ దీంట్లో టైటిల్ పాత్ర పోషిస్తుండగా.. ఆయన భార్య జయమ్మ పాత్రలో రష్మిక నటిస్తోంది. ఈ సినిమా సెప్టెంబరు 11న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి సంగీతం: అజయ్ - అతుల్, ఛాయాగ్రహణం: నీరవ్ షా.




# బాలకృష్ణ, గోపీచంద్ కాంబో

## థమన్ మ్యూడిజక్ డైరెక్టర్‌గా ఫిక్స్



నటసింహం నందమూరి బాలకృష్ణ మరియు మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కలయికలో తెరకెక్కుతున్న తాజా చిత్రంపై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే అనౌన్స్‌మెంట్‌తోనే హైప్ క్రియేట్ చేసిన ఈ ప్రాజెక్ట్ ఇప్పుడు మ్యూజిక్ పనులతో మరో అడుగు వేసింది. ఈ సినిమాకు సంగీత దర్శకుడు ఎస్.ఎస్. థమన్ ఇప్పటికే మ్యూజిక్ సిట్టింగ్స్ ప్రారంభించారు. తాజా సమాచారం ప్రకారం, రెండు ట్యూన్స్‌ను పూర్తిచేసిన థమన్, వాటిలో ఒక సాంగ్‌కి ప్రముఖ లిరిసిస్ట్ అనంత్ శ్రీరామ్‌తో పాట రాయించినట్టు తెలుస్తుంది. ఈ సాంగ్‌ను హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో గ్రాండ్‌గా చిత్రీకరించేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ సాంగ్ షూట్ పూర్తయ్యిన వెంటనే అక్కడే ఒక కీలక యాక్షన్ సీక్వెన్స్‌ను కూడా చిత్రీకరించనున్నట్లు సమాచారం. భారీ సెట్స్, విజువల్ గ్రాండియర్‌తో ఈ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో బాలకృష్ణను ఒక రాజుగా చూపించగా, హీరోయిన్‌గా నయనతార మహారాణి పాత్రలో కనిపించనున్నట్లు సంకేతాలు ఇచ్చారు. దీంతో ఇది ఒక పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్నట్లు స్పష్టమవుతోంది. ఇప్పటికే బాలయ్య?నయనతార కాంబినేషన్ ప్రేక్షకులను పలుమార్లు మెప్పించింది. వీరిద్దరూ కలిసి నటించిన సింహా, శ్రీరామ రాజ్యం, జై సింహా చిత్రాలు మంచి విజయాలను అందుకున్నాయి. ఇప్పుడు మరోసారి ఈ జోడీ తెరపై కనిపించనుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను నిర్మాత సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రం కథ, సెట్స్, యాక్షన్ సన్నివేశాలు ప్రత్యేకంగా ఉండబోతున్నాయని టాక్ వినిపిస్తోంది. మొత్తానికి, బాలయ్య-గోపీచంద్ మలినేని కాంబోలో వస్తున్న ఈ పీరియాడిక్ మూవీపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతుండగా, త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్ రానున్నాయి.

# భరతవర్ష్ మూవీతో వస్తోన్న గోపీచంద్

యాక్షన్ హీరో గోపీచంద్ మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వరుస ఫ్లాప్స్ తర్వాత సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తున్న ఆయన ఈసారి పూర్తిగా భిన్నమైన కథతో 'భరతవర్ష' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో కొత్త సినిమాను ప్రకటించారు. టైటిల్ గ్లింప్స్ విడుదలయ్యాక సినిమా పై ఒక్కసారిగా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా విడుదలైన గ్లింప్స్ వీడియోలో గోపీచంద్ యోధుడిగా కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. శత్రువులను ధైర్యంగా ఎదుర్కొంటూ యుద్ధరంగంలో విరుచుకుపడే సన్నివేశాలు గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, యాక్షన్ ఎలిమెంట్స్ అన్నీ కలిసి సినిమా గ్రాండ్‌గా ఉండబోతుందనే సంకేతాలు ఇస్తున్నాయి. 'భరతవర్ష' అనే టైటిల్‌కు కూడా ప్రత్యేకమైన అర్థం ఉంది. పురాణాల ప్రకారం భరతవర్షం అంటే హిమాలయాల నుంచి సముద్రం వరకు విస్తరించిన అఖండ భారతదేశాన్ని సూచిస్తుంది. చక్రవర్తి భరతుడి పేరుమీదుగా ఈ పేరు వచ్చినట్లు చరిత్ర చెబుతుంది. ఈ నేపథ్యంలో సినిమా దేశభక్తి, చరిత్ర, మైథాలజీ అంశాలను మేళవించి రూపొందుతున్నట్టు తెలుస్తోంది. ఇండిపెండెన్స్‌కు ముందు జరిగే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. కథలో మైథాలజీ టచ్ కూడా ఉండే అవకాశం ఉందని సమాచారం. ఈ కలయికతో సినిమా మరింత ఆసక్తికరంగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో గోపీచంద్ సరసన రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండబోతుందట. టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నారని, మేకర్స్ ఎక్కడా రాజీ పడటం లేదని తెలుస్తోంది. గోపీచంద్ కెరీర్‌లో ఇది ఒక టర్నింగ్ పాయింట్ మూవీ అవుతుందా అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇప్పటివరకు వచ్చిన గ్లింప్స్, టైటిల్ ప్రభావం చూస్తే 'భరతవర్ష'తో ఆయన బలమైన కంబ్యాక్ ఇవ్వడం ఖాయం అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సినిమా విడుదల తేదీపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

